18 సూర్య
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
18 మార్చి 2025 | మంగళవారం | పేజీలు : 10

## వికారాబాద్‌లో ఎన్‌సిసి యూనిట్‌ను ఏర్పాటు చేయండి

### కేంద్ర మంత్రి సంజయ్ సేతుకు చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర రెడ్డి విన్నపం

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 17):చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని వికారాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంలో ఎన్‌సిసి యూనిట్ ను ఏర్పాటు చేయాలని కోరుతూ చేవెళ్ల ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. సోమవారం న్యూఢిల్లీ సౌత్ బ్లాక్‌లో రక్షణ శాఖ సహాయ మంత్రి సంజయ్ సేథ్‌తో చేవెళ్ల పార్లమెంటు సభ్యులు - బిజెపి పార్లమెంటరీ పార్టీ విప్ కొండా విశ్వేశ్వర్ రెడ్డి సమావేశమయ్యారు.మారుమూల ప్రాంతమైన తాండూరు, వికారాబాద్, పరిగి, కొడంగల్, చేవెళ్ల నియోజకవర్గ విద్యార్థిని, విద్యార్థులకు ఈ ఎన్‌సిసి యూనిట్‌ను మిగతా 3లో


కేంద్ర మంత్రితో భేటీ అయిన ఎంపి కొండా.

# రైతు సంక్షేమమే లక్ష్యం

- మంత్రి శ్రీధర్ బాబు
- ఒకే దఫాలో రెండు లక్షల రుణమాఫీ పై ప్రతిపక్షాల దుష్ప్రచారం
- మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారంలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు


సమావేశంలో మాట్లాడుతన్నా మంత్రి శ్రీధర్‌బాబు

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి17): రైతు సంక్షేమమే లక్ష్యమని, రైతులకు ఒకేదఫాలో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డికే దక్కిదని రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి, ఐటీ శాఖా దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గ ప్రమాణస్వీకారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... బీఆర్ఎస్, బీజేపీ సోషల్ మీడియా దుష్ప్రచారంపై తీవ్రంగా మండి పడ్డారు. ఏక కాలంలో రూ. 2లక్షల రుణమాఫీ చేస్తే కళ్లులేని కబోదిళ్లా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యవసాయం ఆధారిత కొత్త పరిశ్రమలకు సీఎం రేవంత్ రెడ్డి ప్రాధాన్యం ఇస్తున్నారని మంత్రి చెప్పారు. కొత్త పరిశ్రమలకు రంగారెడ్డి జిల్లా



## ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ..

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి 17): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం జిల్లా అధికారులను ప్రజా సమస్యలను త్వరగా పరిష్కరించేందుకు ఆదేశించారు. కలెక్టరేట్ ప్రజావాణి మాత్రమే కాకుండా, మున్సిపాలిటీలు, మండల స్థాయి కార్యాలయాల్లో అందుతున్న దరఖాస్తులను కూడా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 34 వివిధ శాఖలకు సంబంధించి, 73 ఫిర్యాదులు అందాయి. ఈ ఫిర్యాదులను అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డితో కలిసి స్వీకరించిన కలెక్టర్, సంబంధిత అధికారులను సమస్యల పరిష్కారంపై వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మిగతా 3లో


ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా

## ఎస్సీలకు ఎంత శాతం లబ్ధి

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ 3లో..

## ఎంత కాలం ఈ నిరీక్షణ

- ఎవరు చేసిన తప్పకు మాకెందుకి శిక్ష..
- పైలెట్ ప్రాజెక్టు తెచ్చిన తంటా...
- మా భూములపై మాకు హక్కు కల్పించండి
- హాజీ పల్లి గ్రామ రైతుల ఆక్రందన



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 17): అక్కడ అదికారుల తప్పిదం కారణంగా పైలెట్ ప్రాజెక్టు కార్యక్రమంలో రైతుల పట్టాభూములు స్వభావం మారాయి. ఇది గుర్తించిన ప్రభుత్వ యంత్రాంగం వాటిని సరిచేయడానికి నిర్ణయం తీసుకుంది. రైతులు కూడా పలు మార్లు అధికారులకు ఈ విషయమై విన్నవిస్తున్నా, సమస్య పరిష్కారంలో కాలయాపన జరుగుతుండటంతో ఆ గ్రామ రైతులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. తమ భూములపై తమకు హక్కులు పొందే ందుకు ఇంకెంత కాలం పడుతుందోనని ఆవేదన చెందుతున్నారు. రంగారెడ్డి జిల్లా హాజిపల్లి గ్రామంలో పైలెట్ ప్రాజెక్టు కింద తెలంగాణ ప్రభుత్వం 2017 సంవత్సరంలో గ్రామ రైతులకు నూతన పట్టాదారు పాసుపుస్తకాలు అందించింది. అయితే అలా పాసుపుస్తకాలు పొందిన రైతులు కొంతమంది తమ భూముల స్వభావం పట్టాకు బదులుగా అసైన్డ్‌గా, మరికొందరి మిగతా 3లో


సోమవారం ప్రజావాణిలో జాయింట్ కలెక్టర్‌ను కలిసిన రైతులు

- 30 గుంటల భూమిని కబ్జా చేసేందుకు విశ్వ ప్రయత్నం
- ప్రభుత్వ భూమిలో దర్జాగా ఫెన్సింగ్ వేసిన వైనం
- కబ్జా వెనుక అధికార పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నట్లు జోరుగా ప్రచారం

6 కోట్ల విలువైన

## ప్రభుత్వ భూమికి ఎసరు


ప్రభుత్వ భూమిలో అక్రమంగా నిర్మించిన ఫెన్సింగ్

వికారాబాద్, మేజర్‌న్యూస్ (మార్చి 17): వికారాబాద్ పరిసర ప్రాంతాల లో కబ్జాల పర్వం కొనసాగుతుంది. ఈ మద్య కాలంలో మున్సిపల్ స్థలాలు, ప్రభుత్వ భూమిలు ఎక్కడ ఉంటే అక్కడ అక్రమార్కులు వాలిపోయి కబ్జాలకు పాల్పడుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. ముఖ్యంగా కొందరు అధికార పార్టీ నాయకులు వెనుకుండి కబ్జాలకు అండగా ఉంటున్నట్లు ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. తాజాగా మరో కబ్జా వెలుగులోకి వచ్చింది. సుమారు 6 కోట్ల విలువగల ప్రభుత్వ భూమి కబ్జా కోరల్లో కొట్టుమిట్టులాడుతున్నట్లు తెలుస్తుంది. పూర్తి వివరాలలో వెళితే... వికారాబాద్ జిల్లా కేంద్రం ఎన్నెపల్లి రెవెన్యూ పరిది సర్వే నెం: 88లో గల 30 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమి కలెక్టరేట్‌కు అతి సమీపంలో పరిగి రోడ్డుకు ఆనుకొని ఉండడంతో ఓ నాయకుడి కన్నుపడి నట్లు తెలుస్తుంది. ఎన్నో రోజుల నుండి ఈ భూమిని కబ్జా చేసేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని గతంలో అతనిపై అనేక ఆరోపణలు వ్యక్తం అయ్యాయి. గత 6 నెలల క్రితం మిగతా 3లో

## రేపటి నుండి శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

- ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం
- అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు 3లో..

# ప్రాణం ఖరీదు ఆరు లక్షలు...?



- చికిత్స పొందుతూ గిరిజనుడి మృతి
- హైడ్రామా మధ్య శవాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలింపు
- ఆసుపత్రి ముందు దర్నా..కేసు నమోదు

ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్ (మార్చి 17): చికిత్స పొందుతూ వ్యక్తి మృతి చెందడంతో ఓ ఆసుపత్రి యాజమాన్యం హైడ్రామా చేసింది. గుట్టుచప్పుడు కాకుండా శవాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చేతులు దులుపుకునే ప్రయత్నం చేసింది. పథకం ప్రకారం శవాన్ని ప్రభుత్వ దవాఖానాకు తరలించిన తరువాత విషయం తెలుసుకున్న బంధువులు ఆందోళన చేయడంతో వారు ఖంగుతిన్నారు. జరిగిన విషయాన్ని పోలీసులకు చేరవేయడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా బారి బద్రతా ఏర్పాట్లు చేశారు. షాద్‌నగర్‌లో జరిఇగిన ఈ తతంగంలో మృతి చెందిన గిరిజనుడి ప్రాణానికి ఆసుపత్రి యాజమాన్యం ఆరు లక్షల రూపాయలు ఖరీదు కట్టినట్లు తెలుస్తుంది. స్థానికులు తెలిపన సమాచారం ప్రకారం సంఘటనకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. కేశంపేట మండలం కోనాయపల్లి గ్రామ పంచాయితీ లచ్చ్యా తండాకు చెందిన వాక్డావత్ సామ్య (50) ఈ నెల 14 న తీవ్ర జ్వరంతో పట్టణంలోని ఆర్‌ఎంపి వైద్యుడి వద్దకు వచ్చాడు. రోగిని పరిశీలించిన సదరు ఆర్‌ఎంపి అప్పటికే పట్టణంలో మల్టిస్పెషాలిటీ పేరుతో తాను ఏర్పాటుచేసిన బాలాజి ఆసుపత్రిలో చేరాలని సూచించాడు. ఆర్‌ఎంపి సూచనల మేరకు బాలాజి ఆసుపత్రిలో చేరిన సామ్యకు డెంగీ జ్వరం వచ్చినట్లుగా వైద్యులు నిర్ధారించారు. ప్లేట్‌లెట్ కౌంట్ తక్కువగా ఉండటంతో రెండు రోజులుగా చికిత్స నిర్వహిస్తూ ప్లేట్‌లెట్లను రోగికి అందించారు. ఇదిలా ఉండగా ఆదివారం రాత్రి రోగి పరిస్థితి విషమించడంతో అతడికి సిపిఆర్ నిర్వహించినట్లు ఆసుపత్రిలో ఉన్న వారు చెబుతున్నారు. సీపిఆర్ నిర్వహించిన తరువాత అతడు చనిపోవడంతోనే బంధువులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా పథకం ప్రకారం ప్రభుత్వాసుపత్రికి తరలించారని బంధువులు ఆరోపిస్తూ ఆసుపత్రి ముందు ఆందోళనకు దిగారు. అప్పటికే ఆసుపత్రి యాజమాన్యం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో అక్కడకు చేరుకున్న పోలీసులు అవాంచనీయ సంఘటనలు జరగకుండా బద్రతా ఏర్పాట్లు చేశారు.

ప్రాణం ఖరీదు ఆరు లక్షలు..?

ఆసుపత్రిలో గిరిజనుడు మృతి చెందడంతో ఆసుపత్రిలో ఉన్న వైద్యులను, ఆర్‌ఎంపిని పోలీసులు స్టేషన్‌కు తీసుకువచ్చి విచారించారు. ఆదివారం రాత్రి నుండి సోమవారం మద్యాహ్నం వరకు ఆసుపత్రి ముందు గిరిజనులు బైఠాయించారు. ఈ నేపథ్యంలోనే సదరు ఆర్‌ఎంపి వైద్యుడు చేసేదేమి లేక చనిపోయిన గిరిజనుడి ప్రాణానికి ఆరులక్షల రూపాయలు ఖరీదు కట్టి మృతుడి కుటుంబ సభ్యులకు ఇచ్చేందుకు ఒప్పందం కుదుర్చుకున్నాడని స్పష్టమైన సమాచారం. ఇష్టం వచ్చినట్లు ఆసుపత్రులు తెరచుకుని, అద్దెకు వైద్యులను ఏర్పాటుచే యడం , ఇలాంటి సంఘటనలు జరిగినపుడు బాదితులకు డబ్బులు చెల్లించి చేతులు దులుపుకుపోవడం అలవాటుగా మారిందనే విమర్శలు బాహాటంగానే వినిపిస్తున్నాయి. ఈ విషయమై మృతుడి కుమారుడు రమేశ్ తన తండ్రి మరణంపై ఆసుపత్రి సిబ్బందిపైనే అనుమానం ఉందని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# ప్రజల సౌకర్యార్థమే సాండ్ బజార్లు

### ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి






రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : ప్రభుత్వం ప్రజల వద్దకు చేరువలో ఇసుకను ఉంచాలనే ఉద్దేశ్యంలో భాగంగా ఇల్లు కట్టుకోవడానికి నాణ్యమైన ఇసుక అందించేందుకు ప్రజలకు సాండ్ బజార్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి తెలిపారు. సోమవారం నాడు రాష్ట్ర మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ అనిల్ కుమార్ ఏరావత్‌తో కలిసి అబ్దుల్లాపూర్మెట్‌లో ప్రజలకు నాణ్యమైన ధరలు అందుబాటులో ఉండేందుకు సాండ్ బజార్‌ను రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళారులు వారి ఇష్టానుసారం రేట్లు పెంచుతూ మోసాలకు పాల్పడుతున్నారని దీనిని గమనించిన ప్రభుత్వం సన్న ఇసుకకు రూ.1800/–లు, దొడ్డు ఇసుకకు రూ.1600/–ల చొప్పున ఆన్‌లైన్ బుక్ చేసినట్లయితే వారికి ఇసుక పంపడం జరుగుతుందని తెలిపారు. ఇక్కడ నుండి తీసుకెళ్ళే రవాణా చార్జి అదనంగా ఉంటుందని తెలియజేశారు. ఈ ఇసుక 365 రోజులు వినియోగదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజీఎండీసీ ఎండి సుశీల్ కుమార్, నర్సిరెడ్డి, బిల్డర్లు స్థానికులు, లారీ యజమాను తదితరులు పాల్గొన్నారు.

# అమెరికాలో రోడ్డు ప్రమాదం

### తెలంగాణ వాసులు దుర్మరణం





కొందుర్గు, మేజర్ న్యూస్ ( మార్చి 17) : అమెరికాలో ఘోర రోడ్డు ప్రమాదంలో తెలం గాణ వాసులు ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే సోమవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం కొందుర్గు మండల పరిధిలోని టేకులపల్లి గ్రామానికి చెందిన మాజీ ప్రజా ప్రతి నిధులు మోహన్‌రెడ్డి, పవిత్రాదేవి దంపతులుకు ఇద్దరు కూమర్తెలు మొదటి కూతురు ప్రియాంక రెడ్డి, రెండవ కూతురు ప్రగతిరెడ్డి అమెరికాలోఇద్దరు కూతుళ్ళు స్థిరపడ్డారు. రెండవ కూతురు ప్రగతిరెడ్డి (35) ఆమే కుమారుడు అర్విన్ (6) ఆమే అత్త సునిత (56) అమెరికాలోని ఫ్లోరిడాలో ఆదివారం తెల్లవారుజామున సమయం 3.30 గంటల ప్రాంతంలో రోడ్డు ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. టేకులపల్లి గ్రామంలో ప్రగతిరెడ్డి, ఆమే కుమారుడు, అత్త మృతి చెందడంతో మోహన్‌రెడ్డి ఇంటి వద్ద విషాద చాయలు అలుముకున్నాయి.

# ఆశావర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

### ★సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఆశా వర్కర్ల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ డిమాండ్ చేశారు. సీఐటీయు ఆధ్వర్యంలో సోమవారం తాహసీల్దార్ కార్యాలయం ముందు ఆశావర్కర్లు ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా బాల్‌రాజ్ మాట్లాడుతూ...ఆశా వర్కర్ల పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పనిభారం తగ్గించాలని,ప్రతి నెల 18 వేల వేతనం చెల్లించాలని,ప్రభుత్వ గుర్తింపు కార్డు, పీఫ్, ఈఎస్ఐ కార్డులు, 5 లక్షల భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. గత 20 సంవత్సరాలు సేవలు అందిస్తున్న ప్రభుత్వ వారి సమస్యలు గుర్తించక పోవడం సిగ్గుచేటని అన్నారు. గత ప్రభుత్వం ఆశావర్కర్ల సమస్యలు పరిష్కనందుకే ప్రభుత్వానికి చరమగీతం పాడారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 15 నెలలు ఆవుతున్న ఆశా వర్కర్లకు మ్యానిపెస్టోలో పెట్టిన హామీలను నెరవేచ్చలేదని అన్నారు. సమస్యలు పరిష్కరించకపోతే ఆశావర్కర్లతో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని 19న కలెక్టరేట్ ముట్టడి, 21న ప్రభుత్వ ఆసుపత్రి ముందు ధర్నా, 24 న చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు సరస్వతి, చంద్రకళ,ముంతాజ్ బేగం, ఆఫ్రోజ్,అనిత, రేణుక, శారద, మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## పాత కక్షలతో దాడి ఆసుపత్రిలో చికిత్సపొందతూ వ్యక్తి మృతి

జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్:( మార్చి.17): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో ఈ నెల 12 న అందజ సాయంత్రము ఏడు గంటల సమయంలో పల్లె అనంత రాములు ను అదే గ్రామానికి చెందిన దాయాదులు దాడి చేశారని స్థానిక ఎస్ ఐ విజయ్ తెలిపారు. ఎస్. ఐ. కథనము ప్రకారము పాత కక్షలతో డబ్బుల గురించి అప్పుడప్పుడు గొడవలు జరుగుతున్నాయి. ఈ నెల 12 న దాయాదులు మూకుమ్మడిగా అతని పై ఎల్లమ్మ. రమంజమ్మ. లడ్డు అనే పై పేర్కొన్న వ్యక్తులు కట్టెలతో కొట్టినరాని ఎస్ఐ తెలిపారు. బాధితుడు షాద్ నగర్ లో నీ బుగ్గరెడ్డి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ 16 నాడు తెల్లవారు జామున మూడుగంటల కు మరణిం చడాని ఎస్ఐ తెలిపారు. సోమవారంనాడు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి కి పోస్టు మార్టము కు పంపించి నిదితుల పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## జిల్లేడు గ్రామము లో మృతు నీ కుటుంబానికి ఆటో యు నియాన్ ఆర్థిక సహాయం



జిల్లేడు– చౌదరి గూడెం. మేజర్ న్యూస్.( మార్చి.17): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో ఆటో డ్రైవర్ అనంత రాములు అనే వ్యక్తి దాయాదుల వ్యక్తి గత ఘర్షణలో మరణించిన కుటుంబానికి ఆటో యు నియాన్ తరపున ఐదు వేల రూపాయలు దహన సంస్కార కర్చులకూ మృతుని బార్య కు మల్లేష్. విశ్వనాథ ము. మరియు ఆటో డ్రైవర్ లు ఇచ్చినట్టు వారు తెలిపారు.

# మాజీ సర్పంచ్‌కు గుడిసెకు నిప్పుపెట్టిన గుర్తుతెలియని దుండగులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 17): మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చెట్లగుట్టతాండకు చెందిన మాజీ సర్పంచ్ నేనావత్ చందునాయక్ తాండసమీపంలోని వ్యవసాయపొలం వద్ద నివాసం ఉంటున్న పూరిగుడిసెకు సోమవారం మధ్యాహ్నం గుర్తుతెలియని దుండగులు నిప్పుపెట్టినట్లు కాంగ్రెస్ నాయకులు నేనావత్ రవినాయక్ తెలిపారు. కుమారుడు, కోడలు చెట్లగుట్టతాండలోని ఇంట్లో నివాసం ఉంటుండగా చందునాయక్, ఆయన భార్యతో కలిసి తాండ సమీపంలోని వ్యవసాయపొలం వద్ద ఉన్న పూరిగుడిసెలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. అయితే చందునాయక్, ఆయన భార్య ఇద్దరు సోమవారం చౌటకుంటతాండలో జరిగిన శుభకార్యానికి వెళ్ళగా మధ్యాహ్నం సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు మాజీ సర్పంచ్ గుడిసెకు నిప్పుపెట్టినట్లు, శుభకార్యం అనంతరం తిరిగి వచ్చి చూసేసరికి గుడిసె పూర్తిగా దగ్ధమై అందులోని బియ్యం, నిత్యావసరాలతో పాటు దుస్తులు, పంటల సాగుకు నిల్వ వుంచిన యూరియా బస్తాలు కాలి బూడిదైనట్లు తాండ నాయకులు రవినాయక్ వివరించారు. సంబంధితశాఖల అధికారులు స్పందించి గుడిసెకు నిప్పుపెట్టిన దుండగులను గుర్తించి వారిపై కఠిన చర్యలు చేపట్టి, మాజీ సర్పంచ్ కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని రవినాయక్ కోరారు.

# సీఎం రిలీఫ్ పండ్ చెక్కు అందజేత



కందుకూరు, మేజర్‌న్యూస్ (మార్చి 17): కందుకూరు మండలం అగర్‌మియాగూడ గ్రామానికి చెందిన ఎన్.సునితకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా విడుదలైన 60 వేల రూపాయల చెక్కును సోమవారం మాజీ ఉపసర్పంచ్ వద్దేపల్లి రేవంత్‌రెడ్డి అందించారు. సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహయ నిధి ద్వారా అందించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎంఆర్ఎఫ్ చెక్కు పొందిన లబ్దిదారుని భర్త రేవంత్‌రెడ్డికి కృతజ్ఞులు తెలిపారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీలకు ఎంత శాతం లబ్ధి

### జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్ (మార్చి,17): జిల్లాలో అమలవుతున్న ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ఎస్సీలకు ఎంత శాతం లబ్ధి చేకూరుతోందన్న అంశంపై మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ సమీక్ష నిర్వహించారు. సోమవారం కలెక్టరేట్ వీసీ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు హాజరయ్యారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా, రైతు బీమా, రుణ మాఫీ, గృహలక్ష్మి, స్వయం సహాయక బృందాల రుణాలు, మహిళా శక్తి, డబుల్ బెడ్రూం గృహాల వంటి పథకాల ద్వారా ఎస్సీలకు ఎంత మేరకు ప్రయోజనం అందుతున్నదనే అంశంపై కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా జనాభాలో ఎస్సీల శాతాన్ని కూడా సమీక్షించారు.షెడ్యూల్డ్ కులాల జాతీయ కమిషన్ సభ్యుల మంగళవారం పర్యటన నేపథ్యంలో, లబ్ధిదారుల గణాంకాలను సమీక్షించి నివేదికలు సిద్ధం చేయాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు.ఈ సమీక్ష సమావేశంలో డిఆర్ఓ హరిప్రియ, ఎస్సీ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, వ్యవసాయ అధికారిణి చంద్రకళ, విద్యాశాఖ అధికారిణి విజయ కుమారి, సంక్షేమ శాఖ అధికారిణి స్వర్ణలత, హౌసింగ్ ఈఈ రమణమూర్తి, ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోసెస్, పరిశ్రమల అధికారి ప్రశాంత్, సివిల్ సప్లై అధికారిణి సుగుణబాయి, వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమాగౌరి, విద్యుత్తు శాఖాధికారి, జిల్లా ఉపాధి కల్పనా అధికారిణి యం. రాధిక తదితర అధికారులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు

# రైతు సంక్షేమమే లక్ష్యం

**మొదటిపేజీ తరువాయి...** అన్నదాతల భూముల త్యాగమే ఇక్కడి అభివృద్ధికి నిదర్శనమన్నారు. వ్యవసాయ మార్కెట్ కమిటీలో అన్ని వర్గాలకు, కులాలకు ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అధిక ప్రాధాన్యం ఇచ్చామని కేఎల్ఆర్ చెప్పారు.రంగారెడ్డి జిల్లా రైతుల త్యాగమే నేటి యువతకు కొత్త ఉద్యోగ అవకాశాలు అన్నారు. కొత్తకమిటీ కర్షకలోకానికి మంచి చేయాలని, అవగాహన పెంచాలని రైతుబిడ్డ లక్ష్మారెడ్డి చెప్పారు.అంతకు ముందు తుక్కుగూడలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే కేఎల్ఆర్ కు ఘన స్వాగతం లభించింది.మహేశ్వరం పట్టణంలో స్వాగతతోరణం, కాంగ్రెస్ జెండాలు, వాహనశ్రేణితో భారీ స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చిఫ్ విఫ్ ఎమ్మెల్సీ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర టియుఎఫ్ఐడిసి కార్పొరేషన్ చైర్మన్ ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి, కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, దేప భాస్కర్‌రెడ్డి,అనితారెడ్డి, బొక్క జంగారెడ్డి, ఏనుగు జంగారెడ్డి,నూతన మార్కెట్ కమీటీ ఛైర్మన్ కృష్ణ నాయక్, వైస్ ఛైర్మన్ చాకలి యాదయ్య, డైరెక్టర్లు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చెన్నారెడ్డిని సన్మానించిన ఎంపీడీవో నర్సిములు




ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 17):
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో గతంలో ఎఫ్ఎస్సి మండలానికి ఎంపీడీవో గా విధులు నిర్వహించిన చెన్నా రెడ్డి మండల కార్యాలయానికి రావడంతో,ఎంపీడీవో నర్సిములు,ఎంపీఓ షఫీ ఉల్లా ఖాన్,మండల సిబ్బంది తో కలిసి పంచాయతీ కార్యదర్శిలు చెన్నారెడ్డి కి ఈనెల 31మార్చి రిటైర్మెంట్ అవుతున్నందున మండలం తరపున సన్మానం చేశారు.

# కీసర స్నేహ మహిళా సొసైటీ ఎలక్షన్‌పై విచారణ జరిపించాలి

**● చౌదరిగూడా సీ.సీ సమ్మయ్య, వీ.ఓ ఉషారాణి అవినీతిపై ఫిర్యాదు**



ఫిర్యాదును అందజేస్తున్న దృశ్యం.

మేడ్చల్ జిల్లా ప్రతినిధి (మార్చి 17): కీసర స్నేహ మహిళా సొసైటీ ఎన్నికలు నిబంధనలకు విరుద్ధంగా జరిగాయని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఎన్నికలను రద్దు చేసి, తిరిగి ఎన్నికలు నిర్వహించాలని సొసైటీ డైరెక్టర్లు వి. పద్మ, వీరమని, కె. పద్మ, జగదాంబ డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణిలో సోమవారం ఫిర్యాదు చేశారు. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ, ఎన్నికల ప్రొసీడింగ్స్ 1 నుండి 15 వరకు ఉన్న నిబంధనలలో కేవలం 13వ నిబంధన ప్రకారమే ఎన్నికలు జరిగాయని ఆరోపించారు. ఈ వ్యవహారంపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి జగన్ మోహన్ పై చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే, ప్రస్తుతం ఎన్నికైన డైరెక్టర్లు అర్హత విషయంలో స్పష్టత ఇవ్వాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. చౌదరిగూడా సీ.సీ సమ్మయ్య, వీ.ఓ ఉషారాణి అవినీతిపై విచారణ జరిపించాలి:ఘట్కేసర్ మండలం చౌదరిగూడా గ్రామంలోని డి.ఆర్.డి.ఏ సీ.సీ సమ్మయ్య, శ్రీ లక్ష్మి గ్రూప్ వీ.ఓ బొమ్మిడి ఉషారాణి అవినీతిపై డ్వాక్రా సభ్యులు ఫిర్యాదు చేశారు.ఈ మేరకు ప్రజావాణిలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. డ్వాక్రా సభ్యులు తీసుకున్న రుణాలను తిరిగి చెల్లించినప్పటికీ, సీ.సీ సమ్మయ్య, వీ.ఓ ఉషారాణి బ్యాంకులకు చెల్లించలేదని ఆరోపించారు.

# వ్యవసాయ శాఖ సమాచారం కోసం గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు...

**● జిల్లా వ్యవసాయ అధికారి మోహన్ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 17):
వ్యవసాయ శాఖకు సంబంధించిన రైతుభీమా, రైతుబంధు, రుణామాఫీ,పీఎం కిసాన్ మరియు ప్రజావాణి కి మిగతా స్కీములకు సంబంధించిన వ్యవసాయ శాఖ నుండి ఈ క్రింది తెలిపిన అధికారులను నియమిస్తూ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రీవెన్స్ సెల్ ఏర్పాటుకు కేటాయించ్చినవారు.

1.రైతుబీమా-ఎన్.అనిల్ కుమార్ జూనియర్ అసిస్టెంట్
(ఫోన్ నెం.9989291049).
2. రైతుబంధు- పీఎం కిసాన్ జి. ప్రశాంత్, జూనియర్ అసిస్టెంట్
(ఫోన్ నెం.9010339211).
3. రుణమాఫీ మరియు మిగతా స్కీములు తేజస్ నాయక్ జూనియర్ అసిస్టెంట్
(ఫోన్ నెం.8247373976).

జిల్లాలోని రైతులు స్కీములకు సంబంధించిన సమాచారము కావలసినచోపై తెలిపిన ఫోన్ నెంబరు లకు ఫోన్ చేసి మీ సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు.



# వికారాబాద్‌లో ఎన్‌సిసి యూనిట్‌ను ఏర్పాటు చేయండి

*మొదటిపేజీ తరువాయి...*
వికారాబాద్‌లో ఏర్పాటు చేయడం వల్ల ఎంతో ఉపయోగంగా ఉంటుందని పేర్కొన్నారు. అనేకమంది విద్యార్థిని విద్యార్థులు ఈ ఎన్‌సిసి ద్వారా క్రమశిక్షణ మరియు దేశభక్తి భావనతో పాటు ప్రభుత్వ ఉద్యోగాల కల్పనలో కూడా రిజర్వేషన్ పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా ఆయన వివరించారు.జూలై నెల 2024 లోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి వికారాబాద్‌లో ఎన్‌సిసి యూనిట్ ఏర్పాటు కోసం లేఖ రాయడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం కూడా సానుకూలంగా స్పందించిందని ఆయన చెప్పారు.వికారాబాద్ మునిసిపల్ పరిధిలో ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామి కళాశాల ప్రాంగణంలోనీ భవనం లో, ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి కళాశాల యాజమాన్యం కూడా సంసిద్ధత వ్యక్తం చేసి, తెలంగాణ – ఏపీ రాష్ట్రాల ఎన్‌సిసి డిప్యూటీ డైరెక్టర్ జనరల్ కు లేఖ రాసిందని ఎంపి కొండా విశ్వేశ్వర్ రెడ్డి చెప్పారు. కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి కూడా ఈ యూనిట్ ఏర్పాటు చేయడానికి సానుకూలంగా స్పందించడంతో చిరకాలంగా ఎదురుచూస్తున్న వికారాబాద్ ప్రాంత వాసుల కల నెరవేరుతుందని ఎం.పి కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆశాభవం వ్యక్తం చేశారు.

# ఎంత కాలం ఈ నిరీక్షణ

*మొదటిపేజీ తరువాయి...*
పేర్లు మార్పుగా నమోదకావడంతో ఉన్నతాదికారుల దృష్టికి తీసుకువెలాంలరు. వెంటనే అధికారులు నూతన ప్రొసీడింగ్‌లు జారీచేయడంతో పాటు మరోమారు సరిచేసిన నూతన పాసుపుస్తకాలను అందించారు. అలా పాసుపుస్తకాలను అందించిన యంత్రాంగం ధరణి పోర్టల్‌లో మార్పు చేయకపోడంతో సమస్య మల్లీ మొదటికి వచ్చింది. అవసరాలలకు భూములను అమ్ముకోలేక అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

హాజిపల్లి గ్రామ రైతులు ఎదుర్కుంటున్న సమస్యలను గ్రామానికి చెందిన మాజీ డిప్యూటి సర్పంచ్ సింగారం సుదర్శన్ స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ దృష్టికి తీసుకువెల్లాడు. ఈ సమస్యపై ఎమ్మెల్యే స్వయంగా రెండు సార్లు జిల్లా అధికారులను కలసి సమస్యలను వివరించారు. అయినా సమస్య తీరకపోవడంతో ఇటీవల మరో పైలెట్ ప్రాజెక్టు ప్రారంబించడానికి హాజిపల్లి గ్రామాన్ని సందర్శించిన ముఖ్యమంత్రి వ్యక్తిగత కార్యదర్శి అజిత్‌రెడ్డికి విషయాన్ని వివరించారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌తో ఆరాతీసిన అజిత్‌రెడ్డి సమస్య వెంటనే పరిష్కారం అయ్యేలా చూడాలని తెలిపారు. రోజులు గడుస్తున్నా సమస్య తీరకపోవడంతో సింగారం సుదర్శన్ ఆద్వర్యంలో సోమవారం ప్రజావాణిలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌ని కలసిన రైతులు ఆమెకు తమ సమస్యను తెలియజేశారు. 2017 నుండి రైతులు పడుతున్న ఆవేదనను ఆమెతో మొర పెట్టుకోవడంతో స్పందించిన జాయింట్ కలెక్టర్ ఇద్దరు రైతులకు సంబందించిన రెండు ఫైళ్లను క్లియర్ చేశారు. వారం రోజుల్లోగా మిగతా రైతుల ఫైళ్ళు క్లియర్ అవుతాయని ఆమె రైతులకు హామీ ఇచ్చారు. అయితే ప్రతి సారి అధికారులు ఇదే మాట చెపుతున్నారని ఇంకా చాలామంది రైతులకు సంబందించిన అప్లికేషన్‌లు ఎవరి లాగిన్‌లో ఉన్నాయో తెలియని పరిస్థితి దాపురించింద ని వారు వాపోతున్నారు. మేము చేయని తప్పుకు ఇంకెంతకాలం మాకు ఈ నిరీక్షణ, ఇదంతా పైలెట్ ప్రాజెక్టు తెచ్చిన తంటా అంటూ వాపోతున్నారు.

# 6 కోట్ల విలువైన ప్రభుత్వ భూమికి ఎసరు

**మొదటిపేజీ తరువాయి...** ఆ ప్రభుత్వ భూమిలో కబ్జా చేసేందుకు చెట్ల పొందలను జేసీబీతో చదును చేస్తున్న క్రమంలో రెవెన్యూ అదికారులు వచ్చి అడ్డుకున్నారు. అడ్డుకొని సంవత్సరం గడవకముందే ఇప్పుడు అదే భూమిలో సిమెంట్ కడీలతో ఫెన్సింగ్ వేసి ధర్జాగా కబ్జా చేసేందుకు ప్రయత్నం చేశారు. ఈ ఫెన్సింగ్ నిర్మాణాన్ని గత మూడు రోజుల క్రితం రెవెన్యూ అధికారులు మరల అడ్డుకొని కబ్జాదారులకు నోటీసులు అందజేశారు. ఓ వారం రోజులలో వివరణ ఇవ్వాలని నోటీసులు జారీ చేశారు. నోటీసులు ఇచ్చి నాలుగు రోజులైన కబ్జాదారుల నుండి ఎలాంటి వివరణ అందలేదని రెవెన్యూ అధికారులు తాజాగా తెలిపారు. ఇచ్చిన గడువు ముగిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. ఏది ఏమైనా అధికారులు ప్రభుత్వ భూమిని కబ్జా చెర నుండి కాపాడుతారా లేదా వేచి చూడాల్సిందే..

# ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

*మొదటిపేజీ తరువాయి...*

**పరిష్కారానికి జాప్యం వద్దు:**

జిల్లా అధికారులు ఫిర్యాదులను జాప్యం లేకుండా పరిష్కరించి, దరఖాస్తుదారులకు సమాచారం తెలియజేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు వివిధ శాఖలకు అందజేసే వినతులపై సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, వెంటనే పరిష్కారం చేయాలని ఆదేశించారు.

**ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు తప్పనిసరి:**

ప్రజావాణి ద్వారా స్వీకరించిన వినతులపై చేపట్టిన చర్యలను అధికారులే స్వయంగా ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పరిష్కరించాలని, ఎప్పటికప్పుడు సమస్యల పరిష్కార స్థితిని సమీక్షించాలని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ హరిప్రియ, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య

మంగళవారం
18 మార్చి 2025

# అడిషనల్ కలెక్టర్ చేతుల మీదుగా విద్యార్థులకు కళ్ల ద్దాల పంపిణి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : సోమవారం నాడు ప్రజావాణిలో బిజీగా ఉన్న అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ సాంఘిక సంక్షేమ గురుగుల విద్యార్థులకు రాష్ట్రీయ బాల్ స్వార్థ కార్యక్రమా (ఆర్‌బీఎస్‌కె) ద్వారా గత నెలలో జరిగిన కంటి పరీక్ష ద్వారా దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు మొదటి విడతగా 2982 కంటి అద్దాల పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యధికారిపాల్గొని విద్యార్థలకు కళ్లద్దాలు పంపిణి చేశారు. మిగిత విద్యార్థులకు నేటినుంచి డివిజన్‌లోని విద్యార్థులకు మిగత ఆర్‌బీఎస్‌హెచ్ టీమ్స్ ద్వారా మొత్తం పంపిణి చేయడం జరుగుతుంది. కంటి పరీక్షలు రెండు విడతలుగా మొత్తంగా 7164 విద్యార్థులకు పరీక్షలు నిర్వహించగ 6802 మంది విద్యార్థులకు కళ్లద్దాలు రాష్ట్ర కుటులబు ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ అందించారు. మొదటి విడతగా రంగారెడ్డి జిల్లాలకు 2982 కళ్లద్దాలు అందజేశారు.

# అంకితభావంతో పని చేసివారికి పార్టీలో గుర్తింపు ఉంటుంది

★మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి

★మార్కెట్ కమిటీ డైరెక్టర్లను అభినందించిన జంగారెడ్డి





కందుకూరు, మేజర్‌న్యూస్ ( మార్చి 17): నిస్వార్థంగా నిజాయితీతో అంకిత భావంతో పని చేసిన వారికి కాంగ్రెస్ పార్టీలో గుర్తింపు ఉంటుందని మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. మహేశ్వరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా ప్రమాణస్వీకారం చేసిన కంబాలపల్లి విష్ణువర్ధన్‌రెడ్డి, బొమ్మకూరి ప్రశాంత్‌కుమార్‌లను జంగారెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్‌రెడ్డిలు అభినందించి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రైతుల అభివృద్ధికై కృషి చేయాలని చూచించారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతు సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.డైరెక్టర్లు మాట్లాడుతూ... మాపై నమ్మకంతో మార్కెట్ కమిటీ డైరెక్టర్లుగా నియమించినందుకు మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి, మాజీ బొక్క జంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులకు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామని అన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, ఎండి రహీమ్, అల్వాల మహేందర్,బూసరమోని మల్లేష్, కాల్వ శ్రీనివాస్, కాల్వ ఇంద్రసేనా,రాజు, వంశీ,ఎండి మస్తాన్, వినోద్, గాదె కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులపై ముఖ్యమంత్రి వ్యాఖ్యలు బాధ్యతారహితం

## – సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్‌న్యూస్ (మార్చి 17): తెలంగాణ అసెంబ్లీ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జర్నలిస్టుల పై చేసిన వ్యాఖ్యలు బాధ్యతారహింగా ఉన్నాయని, ముఖ్యమంత్రి హోదాలో ఉండి స్థాయిని మరిచి గుడ్డలూడదీసి కొడతామంటూ వ్యాఖ్యానించడం ఎంతవరకు సమంజసమని కడ్తాల్ మాజీ సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రాష్ట్ర అధ్యక్షులు గూడూరు లక్ష్మినర్సింహ్మారెడ్డి అన్నారు.కుటుంబాలను పక్కనబెట్టి ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా సమాజంలో చీకటి కోణాలను వెలికితీసే జర్నలిస్టుల పట్ల ముఖ్యమంత్రి వ్యాఖ్యలను బిఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు సోమవారం కడ్తాల్ మండల కేంద్రంలో మాజీ జడ్పిటిసి, ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జర్పుల దశరథ్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులతో కలిసి పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న రాష్ట్రప్రభుత్వ వైఖరికి నిరసనగా అంబేద్కర్ విగ్రహం దగ్గర మూతికి నల్ల బట్టలను ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మినర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ రేవంత్ సర్కార్ జర్నలిజంపై ఎన్నికల ముందు చూపిన కపట ప్రేమ ఎక్కడ పోయిందన్నారు. పస్తులుండి, కడుపు మాడ్చుకొని తెలంగాణ కోసం కొట్లాడిన జర్నలిస్టుల వల్లనే ఈ రోజు తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఆ పదవిలో కూర్చున్నారని గుర్తుచేశారు.వ్యక్తిగతంగా విమర్శలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి కానీ, అసెంబ్లీ సాక్షిగా బట్టలు ఊడదీసి కొడ్తా, రోడ్లపై ఉరికిస్తా అని మాట్లాడడం ఒక ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు.జర్నలిస్టుల పట్ల, జర్నలిజం పట్ల ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలు వెంటనే ఉపసంహరించుకొని జర్నలిస్టులకు అసెంబ్లీ వేదికగా క్షమాపణ చెప్పాలని లక్ష్మినర్సింహ్మారెడ్డి డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు కడారి రామకృష్ణ, సాలార్‌పూర్ మాజీ ఎంపిటిసి ప్రియారమేష్, నాయకులు పాండునాయక్, సిద్దిగారి వెంకటేష్, గురిగళ్ల రామచంద్రయ్య, నాగార్జున,అంజి నాయక్, శ్రీను, కుమార్, వాచ్య తదితరులు పాల్గొన్నారు.

# మీర్పేట్ కార్పొరేషన్లోని ఇంటి పన్నులు తగ్గించాలని... అఖిలపక్ష సమావేశం

★పార్టీలకుఅతీతంగా మీర్పేట్లో ఇంటి పన్నులను తగ్గించడానికి పోరాటం చేద్దాం..ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫర్ అసోసియేషన్స్



బాలాపూర్ మేజర్ న్యూస్(మార్చి 17):మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇంటిపన్ను విపరీతంగా పెంచిన పన్నులను తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేశారు. మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఫెడరేషన్ ఆఫ్ కాలనీస్ వెల్ఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గత రెండు నెలలుగా ఫెడరేషన్ చేస్తున్న పోరాటం మన అందరికీ తెలిసిందే, అన్ని వర్గాలను, పార్టీలను కలుపుకొని పోవాలనే ఉద్దేశంతో ఆదివారం ఓల్డ్ గాయత్రీ నగర్ కమ్యూనిటీ హాల్ లో అఖిల పక్ష సమావేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ మీర్పేట్ కార్పొరేషన్ అధ్యక్షులు సామిడి గోపాల్ రెడ్డి, భారత రాష్ట్ర సమితి అధ్యక్షులు ఆర్కల కామేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేశ్ గౌడ్, భారతీయ జనతా పార్టీ మీర్పేట్ ఇన్చార్జి ఇందుమతి, అదేవిధంగా సిపిఐ సెక్రటరీ చంద్ర శేఖర్ రెడ్డి , దశరథ్ సిపిఎం సెక్రటరీ యాదయ్య ప్రకాష్ రెడ్డి ఈ అఖిల పక్ష సమావేశానికి హాజరయ్యారు. ఫెడరేషన్ ఆహ్వానించినప్పటికి బిజెపి పార్టీ ప్రతినిధులు పాల్గొనలేదు,ఈ సమావేశంలో పాల్గొన్న ప్రతినిధులందరు ఫెడరేషన్ హౌస్ టాక్స్ తగ్గింపుకు చేస్తున్న ప్రయత్నాలకు, పోరాటానికి సంపూర్ణ మద్దతు కోరడమైనది టాక్స్ తగ్గించే వరకు అందరం కలిసి పోరాటం చేయవలెనని పిలుపునిచ్చారు. ఈ సమస్యను ప్రభుత్వం దృష్టి తీసుకొచ్చి పరిష్కారం చేయవలెనని అన్ని పార్టీల ప్రతినిధులు తీర్మానించారు. ఫెడరేషన్ ఆహ్వానాన్ని మన్నించి సమావేశానికి వచ్చిన అన్ని పార్టీల అధ్యక్షులు, బాద్యులకు ప్రత్యేక ధన్యవాదాలు ఫెడరేషన్ అధ్యక్షులు చంద్ర శేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ వంటేరు నర్సింహ్మ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఆంజనేయులు, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మల్లారెడ్డి, పెరడిసన్ ఆఫ్ పోలీస్ సభ్యులందరు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటయ్య, ప్రేమ్ చందర్ రెడ్డి, శాంతమూర్తి, వై. దేశాయ్ రెడ్డి, కేశవ రావు, శ్రవణ్, కిరణ్ సుధాకేశవ్ అఖిలపక్ష నాయకులు ప్రజాప్రతినిధులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూపైనే అధిక ఫిర్యాదులు

▶▶ ప్రజావాణికి భారీగా తరలివచ్చిన ప్రజలు

▶▶ వినతులు స్వీకరించిన అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17) : తమ సమస్యల పరిష్కారానికి సులభమైన మార్గం లభిస్తుందని భావించే జిల్లా వాసులు సోమవారం నాటి ప్రజావాణికి భారీగా తరలివచ్చారు. అత్య. దికంగా రెవెన్యూ మ్యా టర్స్‌కు సంబం ధించిన ఫిర్యాదులే ఉండడం ఓపికగా ఒక్కొక్కరితో మాట్లాడు వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలిస్తూ... జిల్లా రెవెన్యూ అధికారి సంగీతతో కలసి అడిషనల్ కలెక్టర్ ప్రతిమా సింగ్ ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ విధంగా సోమవారం నాడు ప్రజావాణికి 72 ఫిర్యాదులు అందినట్లు అధికారులు అధికారికంగా ప్రకటించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... ప్రజావాణికి వచ్చిన అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు రిష్కరించాలని దనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల విద్యార్థులకు కంటి అద్దాలను అదనపు కలెక్టర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ అధికారులు, మండల తహశీల్దారులు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాలతో స్నేహభావం పెంపొందుతుంది

## యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు గొల్లూరి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి17): క్రీడాలతో స్నేహభావం పెంపొందుతుందని మండల కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు రాజు గొల్లూరి అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నతూప్రాలో ముస్తపాటి ఆనంద్ గౌడ్ స్మారక టోర్నమెంట్ ఆధ్యర్యంలో గత నాలుగు రోజులుగా సిపిఎల్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..టోర్నమెంట్ గత ఆరు సంవత్సరాలుగా స్పాన్సర్ గా నిలుచుతూ ముస్తపాటి శ్రీకాంత్ గౌడ్ బ్రదర్స్ వారి సాయ సహకారాలు గత ఆరు సంవత్సరాల నుంచి ప్రతి సంవత్సరం ఈ యొక్క టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ టోర్నమెంట్లో నాలుగు టీమ్‌లు పాల్గొని దిగ్విజయంగా పూర్తి చేసుకున్నాయి ఈ టోర్నమెంట్లో విజేతలుగా శ్రీకాంత్ టీం గెలిచింది రన్నర్ ఆఫ్ గా సందీప్ టీం గెలిచాయి. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు రఘుపతి, రాఘవేందర్, శేఖర్, వినయ్, రాము, మల్లేష్ ,శ్రావణ్ ,ఎం శేఖర్, సాయిబాబా, విజయ్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## వైన్‌షాపులో దొంగతనానికి పాల్పడ్డ వ్యక్తి అరెస్ట్ – రిమాండ్‌కు తరలింపు




మాడ్గుల, మేజర్‌న్యూస్ (మార్చి 17): మాడ్గుల మండలం కొల్కులపల్లి సమీపంలోని విజయదుర్గా వైన్స్‌లో ఈయేడాది జనవరి 1న దొంగతనానికి పాల్పడి ఒక ఫుల్ బాటిల్‌తో పాటు 61వేల రూపాయల నగదును తస్కరించిన దొంగను సోమవారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు మాడ్గుల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ టి. వేణుగోపాల్ రావు తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం మాడ్గుల మండలం నర్సంపల్లి గ్రామపంచాయతి పరిధిలోని చౌటకుంటతాండకు చెందిన నేనావత్ సాయికుమార్ అనే వ్యక్తి జనవరి 1 విజయదుర్గా వైన్స్ వెనకబాగంలో గోడకు కన్నం వేసి నగదు, ఒక ఫుల్ బాటిల్‌ను దొంగిలించినట్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు సోమవారం సాయికుమార్‌ను మాడ్గుల చౌరాస్తాలో అరెస్ట్‌చేసి ఎస్.ఐ నాగరాజుగౌడ్ పర్యవేక్షణలో ఆమనగల్లు కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించడం జరిగిందని సి.ఐ వేణుగోపాల్‌రావు తెలిపారు.

# రేపటి నుండి శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

● ఉత్సవాలకు ముస్తాబైన ఆలయం

● అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు



ఆలయంలో కొలువైన శివలింగం.


కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 17):కుల్కచర్ల మండల పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామ సమీపంలో కొలువై ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం మహిమాన్విత క్షేత్రంగా ఏకశిలా పర్వతంగా వెలుగొందుతున్నది. చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు కోర్కెలు తీర్చే స్వామిగా భక్తుల పూజలందుకుంటున్నాడు. ఈ స్వామి బ్రహ్మోత్సవాలు రేపటి నుంచి మార్చి 30వ తేదీ వరకు జరుపనున్నారు. బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ సభ్యులు, అధికారులు చర్యలు తీసుకున్నారు. ప్రతి సంవత్సరం ఉగాదికి 11 రోజులపాటు నిర్వహించే రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు లక్షల సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుంటారు. ప్రతి సంవత్సరం రెండు పర్యాయాలు ఈ బ్రహ్మోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. శ్రావణమాసం చివరి సోమవారం మూడు రోజులు, ఉగాదికి ముందు 11 రోజుల పాటు అంగరంగ వైభవంగా జరుపుతారు. కుల్కచర్ల గ్రామం నుంచి పాంబండ దేవాలయానికి 2 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం ఉంది.

**ఆలయ విశిష్టత...**

బండవెల్కిచర్ల సమీపంలో ఉన్న పాంబండ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానానికి ఘనసీయమైన చరిత్ర ఉంది. సుమారు 2 కిలోమీటర్ వరకు కుల్కచర్ల నుంచి పాంబండ వరకు రాతిబండ ఉంది. ఈ బండ పాములా వంకరలు తిరిగి ఉంది. దేవాలయ వెనుక భాగం పాము నాలుకలా కనిపిస్తుంది.గతంలో పాము బండమధ్యలో నుంచి వెళ్లడం వల్ల బండ రెండుగా చీలిపోయిందని పలువురు పేర్కొంటున్నారు. పాము రాతిగా మారిందని అందువల్ల ఈ బండకు పాముబండ అని కాలక్రమేనా పాంబండగా రూపాంతరం చెందిందని పూరాణాలు చెబుతున్నాయి. ఈ బండను పాంబండ ఏకశిలా పర్వతంగా కూడా ప్రస్తుతం పిలుస్తున్నారు. త్రేతాయుగంలో సీతను ఎత్తికెళ్లిన రావణుడిని సంహరించిన రాముడు హత్యపాప విమోచనం కోసం కోటి లింగాలను స్థాపించాలని బ్రహ్మర్షులు శ్రీరామునికి సూచిస్తారు. దీంతో రాముడు కోటి లింగాల స్థాపించడానికి పూనుకుంటాడు. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల లో పాంబండపైన రాముడు స్వయంగా లింగాన్ని ప్రతిష్ఠించి, పూజ చేసినట్లు పురాణాలు చెబుతున్నాయి. రాముడు పాంబండపై కొన్నాళ్లు గడిపాడని, నిత్యం శివుడికి పూజ చేసే రాముడు లింగమూర్తిని స్వయంగా ప్రతిష్ఠించి, పూజలు చేశారని పూరాణాల్లో చెబుతున్నారు.

**గుండం(కోనేరు) విశిష్టత....**

పాంబండపై ఉన్న గుండంలో నీటికి చాలా ప్రాముఖ్యత ఉన్నది. భక్తులు సైతం గుండం నీటిని విశిష్టంగా విశ్వసిస్థారు. అంతపెద్ద బండ మధ్యలో వెలసిన ఈ కోనెరులో ఎల్లప్పుడూ నీరు పుష్కలంగా ఉంటుంది. శ్రీరాముడు స్వయంగా లింగాన్ని ప్రతిష్ఠించినప్పుడు లింగాన్ని అబిషేకించడానికి నీరు అవసరమైన సమయంలో తన బాణంతో బండపై గుండాన్ని సృష్ఠించి ఆ నీటితో అబిశేకం చేశారని పురాణాలు చెప్తున్నాయి. అందుకే ఈ గుండం ఎప్పుడూ ఎండిపోదు. ఈ



బండపైన కోనేరు.



ముస్తాబైన ఆలయం.

గుండంలో స్నానం చేస్తే దీర్ఘకాలిక వ్యాదులు నయం అవుతాయని పోలాల్లో, పశువులపై, ఇళ్ళపై ఈ నీటిని చల్లడం వల్ల ఎలాంటి అరిష్ఠాలైనా తోలగిపోతాయని ప్రజల నమ్మకం

**ప్రతి ఏడాది పెరుగుతున్న పుట్టులింగం....**

బండ వెనుకభాగంలో పుట్టులింగం గుడి ఉండగా, ఈ పుట్టులింగం ప్రతి ఏడాది కొంచెం కొంచెం పెరుగుతుందని భక్తుల విశ్వాసం. ఆలయం పక్కనే భ్రమరాంబదేవీ, ఆంజనేయస్వామి ఆలయాలు ఉన్నాయి. ఆలయం ముందుభాగంలో నవగ్రహాలను ప్రతిష్ఠించారు. శకటోత్సవం, రథోత్సవం, అగ్నిగుండాలు, వివిధ రకాల సేవలు స్వామి వారికి వైభవంగా జరుపుతారు. గతంలో రామప్ప అనే ముని అక్కడే తపస్సు చేసి అక్కడే సమాధి అయ్యారని పెద్దలు చెబుతారు. ఆయన సమాధి కూడా ఉంది. ప్రతి పౌర్ణమికి అన్నదానం చేస్తారు. పాంబండపై ఉన్న గుండానికి చాలా విశిష్టత ఉంది. శ్రీ రాముడు ప్రతిష్టించిన శివలింగానికి అభిషేకం చేయడానికి నీటికోసం బండపై బాణాన్ని సంధించి ఆ నీటితో అభిషేకించేవాడని, ఇందులో నీరు ఏకకాలంలో నైనా నిండుగా ఉంటుంది. చుట్టుపక్కల గ్రామాల వారు గుండం నీటిని తమ పొలాల్లో చల్లుకుంటారు. పరిగి నుంచి మహబూబ్‌నగర్ వెళ్లే బస్సులు, కోస్గి నుంచి కుల్కచర్ల మీదుగా షాద్‌నగర్ వెళ్లే బస్సుల్లో బ్రహ్మోత్సవాలకు భక్తులు చేరుకోవచ్చు.

**బ్రహ్మోత్సవాల పూజా కార్యక్రమాలు....**

19న గణపతి హోమం, ద్వజారోహణం, పుణ్యావాచనము, కలశస్థాపన, ఋుత్వికపూజ, స్వామి వారి ఆలయ అర్చకుల ఇంటి నుండి పాంబండ గుట్ట పైకి వచ్చుట సాయంత్రం పల్లకి సేవ, హారతి, 20న రుద్ర హోమం నిర్వహించబడును, 21న శకటోత్సవం (బండ్లు తిరుగుట) సాయంత్రం పల్లకి సేవ, హారతి 22, 23 వ తేదీన పల్లకి సేవ, హారతి 24న, పార్వతి పరమేశ్వరుల కళ్యాణ ఉత్సవం, రాత్రికి రథోత్సవం 25, 26న హారతి, 27న రాత్రికి అగ్నిగుండాలు, నిరంతరం భజనలు, 28, 29 న సర్వదర్శనం 30న స్వామివారిని గ్రామమునకు వెళ్ళుట గ్రామములో పంచాంగ శ్రవణ ఉత్సవాలతో ముగింపు.

**వైభవంగా నిర్వహిస్తాం**

**:ఆలయ కార్యనిర్వహక అధికారి బాల నర్సయ్య**



శ్రీ పాంబండ రామలింగేశ్వర ఆలయంలో రెండు పర్యాయాలు ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తాము. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలకు గురికాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తిచేశాం.

**భక్తులకు ఇబ్బంది లేకుండా ఏర్పాట్లు పూర్తి**

**:ఆలయ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి**



శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నాము భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయమతలు చేయాలి.

# ప్రభుత్వ కళాశాలల్లోనే మెరుగైన విద్య

**కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి**



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

కొడంగల్, మార్చి 17 (మేజర్ న్యూస్): ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బీ.శ్రీనివాస్‌రెడ్డి కళాశాలలో 2025-26 విద్యాసంవత్సరానికి సంబంధించి ప్రవేశాల కోసం కరపత్రాలను కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ కళాశాలలో అదనపు గదుల నిర్మాణానికి ఇప్పటికే రూ.8.7 కోట్లు కేటాయించడం జరిగిందని, కళాశాల అభివృద్ధికి సహాయ, సహకారాలు అందిస్తామని తెలిపారు. ప్రిన్సిపాల్ బీ.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి, కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్‌రెడ్డి చొరవతో నిధులు మంజూర్ చేయడంతో ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. 2008లో ప్రారంభమైన డిగ్రీ కళాశాల అంచెలంచెలుగా ఎదుగుతూ న్యాక్ బీ గ్రేడ్‌తో ఐఎస్ఓ గుర్తింపుతో పాటు అత్యున్నత విద్యా ప్రమాణాలకు నెలవుగా మారిందన్నారు. కళాశాలలో విద్యార్థులకు విశాలమైన తరగతి గదులు, ఆట స్థలం, ప్రయోగశాలలు, డిజిటల్ తరగతి గదులు, ఉచితంగా పీజీ, బీఎడ్ ఎంట్రెన్స్ కోచింగ్, ఎన్‌సీసీ లాంటి సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులు కళాశాలలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎన్.ప్రశాంత్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రఫీయాఖానమ్, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం...

● మండల కాంగ్రెస్ నాయకులు ● అనంతసాగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 17):పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంతోనే సాధ్యం అవుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనుల్లో భాగంగా శుక్రవారం మండల పరిధిలోని అనంతసాగర్ గ్రామంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి విడతలవారీగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ప్రజలు ఎవరు కూడా ఆందోళన చెందకూడదని సూచించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న పది సంవత్సరాలలో ఒక ఇల్లు కానీ, రేషన్ కార్డు గానీ ఇవ్వలేదని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందుతున్నాయని ఇన్ని సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవని చెప్పారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈ, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మురళీధర్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, హౌసింగ్ ఏఈ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భరత్ కుమార్ రెడ్డి, మండల నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, చెలిమిల ఆనందం, కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మహేష్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత...

● డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 17):ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని డిసిసి ఉపాధ్యక్షుడు బీంరెడ్డి, రైస్ మిల్ అసోసియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సమేతంగా అభిషేక కార్యక్రమం నిర్వహించారు. వారితోపాటు గుండుమల్ల చంద్రకాంత్ దంపతులు, ఎర్ర సత్యనారాయణ దంపతులు పూజా కార్యక్రమంలో పాల్గొని అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మడపతి రాజు, మణికంత, కాశయ్య భక్తులు రవిచందర్, రాజేశ్వర్, ప్రేమ్ కుమార్, సంగయ్య, రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాజీవ్ యువ వికాసంను అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులు సద్వినియోగం చేసుకోవాలి

**ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్**

ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(మార్చి, 17): స్వయం ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసంను యువకులు సద్వినియోగం చేసుకోవాలని ఘట్‌కేసర్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేశపావుల వినోద్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ యువకులకై ఈ పథకం ద్వారా రూ.1లక్ష నుండి రూ.3లక్షల వరకు రుణాలను అందిస్తుందని, 60శాతం నుండి 80శాతం వరకు రాయితీ ఉంటుందన్నారు. ఈ నెల 17 నుండి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ఏప్రిల్ 5వరకు కొనసాగుతుందని, ఈ పథకానికి మండలంలోని అర్హులైన ప్రతి ఒక్కరూ దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు.

# రైతుల భూములను నిషేధిత జాబిత నుంచి తొలిగించాలి



- భూ నిర్వాసితులకు పరిహారం ఇవ్వాలి
- బలవంతపు భూ సేకరణ చేయొద్దు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య
- జిల్లా కమిటీ అధ్వర్యంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు వినతి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి 17): ఫార్మాసిటీ భూ సేకరణలో భాగంగా ప్రయివేటు పట్టా భూములను నిషేధిత జాబితలో చేర్చడం జరిగిందని, అలాంటి వాటిని తక్షణ మే ప్రభుత్వం నిషేధిత జాబిత నుంచి తొలగించాలని సీపీఐ(ఎం) రంగారెడ్డి జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నాడు ఆదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ... ఫార్మాసిటీ కోసం గత ప్రభుత్వం చేపట్టిన భూ సేకరణ 19,333 ఎకరాల్లో 10,200 ఎకరాలు అసైన్డ్ భూములు ఉండగా, 9133 ఎకరాలు పట్టా భూములు ఉన్నాయని తెలిపారు. ఇందులో అసైన్డ్ భూములులో ఉన్న కొండలు, గుట్టలకు పరిహారం చెల్లించకుండా.. 591 ఎకరాలు ఉన్నటువంటి ఈ కొండల, గుట్టల భూములకు ప్రభుత్వ రెవెన్యూ అధికారులు, తమ బీనామిల పేరుతో సుమారు రూ. 30 కోట్లు కొల్లగొట్టారన్నారు. వీరిపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూములు కోల్పోయిన రైతులకు ఎకరానికి 121 చదరపు గజాల కాదు 500 చదరపు గజాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం 2013 చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలన్నారు. బలవంతపు భూ సేకరణ చేయొద్దని, రైతులకు ఎలాంటి సమచారం ఇవ్వకుండా వారి భూముల్లో సర్వేలు చేయడం, రైతులను భయభ్రాంతులకు గురిచేయడం తగదన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు రోడ్డుకు ఇరువైపు ఎకరాకు 1000 గజాల జాగా ఇవ్వాలన్నారు. నిర్వాసితుల కుటుంబానికి ఒక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాంచందర్, జగదీశ్, జగన్, జిల్లా కమిటీ సభ్యులు అలంపల్లి నర్సింహ్మా, సీహెచ్ జంగయ్య, ఎన్. రాజు, అంజయ్య, జంగయ్య, డి. కిషన్, సుమలత, రుద్రకుమార్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై కమిషనర్‌కి వినతిపత్రం



మణికొండ మేజర్ న్యూస్ (మార్చి 17)ః ప్రజా సమస్యలపై మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి బిఆర్ఎస్ నాయకులు వినతి పత్రం అందజేశారు. మనికొండ మున్సిపల్‌లోని బిఆర్ఎస్ పార్టీ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు గుడ్ మర్నింగ్ మణికొండ కార్యక్రమం చెపట్టి ప్రతి కాలనీకి తిరుగుతూ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులకు సమస్యలపై విన్నవించడం జరుగుతుంది. దీనిలో భాగంగా పెంటయ్యనగర్, వినాయక్‌నగర్, సాయి గౌతమ్‌నగర్, వీకర్ సెక్షన్ కాలనీ, ఎంప్లాయిస్ కాలనీలతో పాటు దాదాపు మణికొండ మొత్తంగా రోడ్లు కడు దీన స్థితిలో చెత్తా చెదారంతో నిండి, ఎగుడు దిగుడు గుంతల మయంగా ఉన్న వాటిని బాగుచేయాలని అన్నారు. డ్రైనేజి పోంగి పోర్లుతూ దుర్గందంతో పాటు దొమల నివారణచర్యలు చెపట్టాలని అన్నారు. వీధి కుక్కల షెల్టర్ హోమ్ కట్టాలని, నెమలి నగర్ నూతన కమ్యూనిటి హాల్ కట్టాలని, శానిటేషన్ సిబ్బందికి 15రోజుల సెలవు ఇవ్వాలని తదితర సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మణికొండ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ, కుంబగళ్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, రూపారెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, ఉపేందర్‌నాథ్‌రెడ్డి, ముత్తంగి లక్ష్మయ్య, దిలిప్, రాజేంద్రప్రసాద్, కిరణ్‌యాలల, జై, సుమనళిని, భానుచందర్, రాఘవరెడ్డి, బొడ్డు శ్రీధర్, కృపాకర్, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు లక్ష్యసాధనకు కృషి చేయాలి

**తాజా మాజీ కౌన్సిలర్ లక్ష్మణ్**



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చ్ 17 )పాఠశాల దశలోనే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలు ఏంచుకొని వాటి సాధనకు కృషి చేయాలని 15వ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ చెప్పారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లా డుతూ ఉన్నత పదవులు డబ్బులతో సాధించలేమని విద్యతోనే అది సాధ్య మవుతుందని పేర్కొన్నారు. పరీక్షలు అంటే విద్యార్థులు భయపడవద్దని ప్రణాళిక బద్ధంగా చదివి అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహకంగా ప్రథమ బహు మతిగా 5,116 రూపాయలు ద్వితీయ బహుమతిగా 2,016 అందిస్తానని ప్రకటించారు. అనంతరం పదవీ విరమణ పొందిన ఉపాధ్యా యురాలు విద్యావతమ్మ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు అందరిని ఆకట్టు కున్నాయి. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శంకర్ నాయక్, ప్రధా నోపాధ్యాయురాలు రామలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమానత్వంతోనే సాధికారత సాధ్యం

★ బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి

★ బీటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు






మంచాల, మేజర్ న్యూస్ (మార్చి 17) : సమానత్వంతోనే మహిళా సాధికారత సాధ్యమవుతుందని బీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్ యాదగిరి అన్నారు. సోమవారం మండల పరిధిలోని రంగాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో బీటీఎఫ్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి, మహిళ ఉపాధ్యాయులను ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా యాదగిరి మాట్లాడుతూ.. మహిళలకు సమాన హక్కులు, సమానత్వం, సాధికారత కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. 1995 బీజింగ్ డిక్లరేషన్ ప్రకారం మహిళల హక్కులు, లింగ సమానత్వం, సాధికారత కోసం 30 ఏండ్లలో అనేక మార్పులు వచ్చాయని, మహిళల సమానత్వం కోసం, భద్రత, రక్షణ, బాల్య వివాహలు, సామాజిక న్యాయం, గర్భా ధారణ, వితంతు వివాహలు, వరకట్నం వంటి వాటిపై ఐక్యరాజ్య సమితి గుర్తింపు పొందిన 193 దేశాలలో 1583 చట్టాలు అమలులో ఉన్నాయని, కానీ వాటిలో కొన్ని మాత్రమే అమలు అవుతున్నాయన్నారు. మహిళా సాధికారత కోసం బహుజన టీచర్స్ ఫెడరేషన్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్ దామోదర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఐ రాములు, జిల్లా ఉపాధ్యక్షులు కె శ్రీకాంత్, మండల నాయకులు నాగరాజు, ప్రధానోపాధ్యాయులు నిర్మల, పీఆర్‌టీయూ మండల అధ్యక్షులు వెంకటేష్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఈశ్వరమ్మ, వివిధ సంఘాల ఉపాధ్యాయ నాయకులు, మహిళా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

మహేశ్వరం,మేజర్‌న్యూస్(మార్చి17): ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,దేవేంద్ర పౌండేషన్ సభ్యులు తూళ్ల వీరేందర్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానాన్న మాజీ హోంశాఖ మంత్రి, మాజీ రాజ్యసభ సభ్యులు తూళ్ల దేవేందర్ గౌడ్ 73వ జన్మదిన సందర్భంగా ఫౌండేషన్ ఆధ్వర్యంలో శంకర్ కంటి వైద్యశాల సౌజన్యంతో నేడు మంగళవారం శ్రీనగర్‌లో వైద్య శిబిరం నిర్వహిస్తున్నామని తెలిపారు.ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు కొనసాగుతుందని కంటి సమస్యలు ఉన్నవారు సేవలను వినియోగించుకోవాలని పేర్కొన్నారు.వెంట ఆధార్ జిరాక్స్,ఫోన్ నెంబర్ తెచ్చుకోవాలని సూచించారు.

# ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించాలి

- రాష్ట్ర అసెంబ్లీ సభాపతిని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్లు
- కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్నాం.. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 17):తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అసెంబ్లీలో బీ ఆర్ ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డి ల దిష్టిబొమ్మ దహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, బి ఎం సి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి హాజరై, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరిని గౌరవించుకోవడం మన కర్తవ్యమని ప్రజా జీవితంలో ఉన్నప్పుడు ఇంకా చాలా జాగ్రత్తగా మాట్లాడాలి కానీ ఒకరిని హేళన చేసి మాట్లాడినంత మాత్రాన గొప్ప విషయం కాదని బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు గుర్తుపెట్టుకోవాలని అన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సభాపతి అయినటువంటి గౌరవ స్పీకర్ ని అవమానిస్తే రాష్ట్ర ప్రజలను అవమానించినట్టుగానే భావించాలిని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మంత్రులుగా పనిచేసిన కేటీఆర్ కి అలాగే జగదీశ్వర్ రెడ్డి కి తెలవకపోవడం చాలా బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. ఇలాంటి వ్యాఖ్యలు పునరావృతం చేస్తే ఇంకా కఠిన చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు మాజీ మేయర్ పారిజాత తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు వంగేటి ప్రభాకర్ రెడ్డి, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, బండారి మనోహర్, మహేశ్వరం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, నాయకులు రాళ్లగూడెం శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగని జంగయ్య, క్యారగారి శ్రీధర్, అమృత నాయుడు, గుర్రం లక్ష్మారెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, గట్టు బాలకృష్ణ, సూర్ణగంటి విజయ్, బొల్లపల్లి కుమార్, పెద్దబావి బాబు, గిరి ముదిరాజ్, సామ వరుణ్, భాను తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణతోనే మాదిగల బతుకుల్లో వెలుగులు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మార్చి 17)ః ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు వస్తాయని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి బ్యాతాల శివశంకర్, ఎంఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాని భానుప్రసాద్ అన్నారు. చేవెళ్ల తహసీల్దార్ కార్యాలయం ముందు సోమవారం ఎమ్మార్పీస్ చేవెళ్ల మండల అధ్యక్షులు ఉరెంట ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేయడం జరిగింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... ఎస్సీ వర్గీకరణ అమల్లోకి వస్తేనే మాదిగల బతుకుల్లో వెలుగులు వస్తాయన్నారు. ఎస్సీ వర్గీవకరణ మాదిగల 70ఏళ్ల ఆకాంక్ష అని అన్నారు. వర్గీకరణ లేకపోవడం వల్లనే మాదిగ జాతి విద్యా ఉద్యోగాల్లో తీవ్రంగా నష్టపోయిందన్నారు. ఎస్సీ వర్గీకరణ సాధించడమే లక్ష్యంగా మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని ప్రారంభించారన్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తన జీవితాన్ని త్యాగం చేశాడన్నారు. ఎన్నో రాజకీయ పార్టీల్లో చేరాలని పదవులు, టికెట్లు తీసుకోకుండా స్వతంత్రంగా ఉండి ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని మాదిగల కోసం రాజీపడకుండా పోరాటం చేయడం వల్లనే 30ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమం నిలబడిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాటకు కట్టుబడి అన్ని ఉద్యోగ నోటిఫికేషన్‌లకు ఎస్సీ వర్గీకరణను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఘనపురం అధ్యక్షులు ఇదులపల్లి రాములు, మల్కాపురం అధ్యక్షులు ఘండు శాంతికుమార్, గుండాల అధ్యక్షులు కొండాపురం మల్లేష్, గొల్లపల్లి అధ్యక్షులు గాజులగూడెం వెంకటేశ్, అల్లవాడ అధ్యక్షులు శివగళ్ల విజయ్‌కుమార్, ఎన్కేపల్లి అధ్యక్షులు మాదిగ ప్రసాద్, బి.మల్లేష్, కె.శివ, బల్‌లింగం, రాజు, కుమార్, సత్యనందం, గండు అశోక్, వినోద్‌కుమార్ తదితరులు ఉన్నారు.

# నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర కీలకం...

● సీసీ కెమెరాల ద్వారా నేరాల అదుపు... ● జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ● పాటలు పాడుతాడు.... నేరస్తుల తాటా తీస్తాడు... మా విఠల్ రెడ్డి ● డి.ఎస్.పి బాలకృష్ణారెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్న్యూస్ (మార్చ్17):** నేరాల నియంత్రణలో సీసీ కెమెరాల పాత్ర చాలా కీలకంగా మారిందని, దొంగతనాలు నివారించవచ్చని నేరాల నివారణతో పాటు కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని వికారాబాద్ జిల్లా సూపరింటెండెంట్ కె. నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం కరణ్ కోన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని 33 గ్రామపంచాయతీలలో ఎస్సై విఠల్ రెడ్డి ఆధ్వర్యంలో 84 సిసి కెమెరాలను ఎస్పీ నారాయణ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా తాండూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాల పెద్దలు, ప్రజాప్రతినిధులు,యువకులను ఉద్దేశించి ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.... నేరాల నియంత్రణలో గ్రామాలలో ఉన్న పెద్దలు యువకులు పోలీసులకు సహకరించాలని అప్పుడే పోలీసులు కేసులను ఛేదించి దోషులకు శిక్షించడం జరుగుతుందని పేర్కొన్నారు. సమాజంలో సీసీ కెమెరాలు 24 గంటలు పనిచేస్తున్నాయని వాటిని మనము వినియోగించుకొని ప్రతి కుటుంబంలో రెండు మూడు స్మార్ట్ ఫోన్లు వాడుతున్నారు కానీ ఇంటిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంలో విఫలమవుతున్నారని గుర్తు చేశారు. నేరాల నివారణతో పాటు కేసుల ఛేదనలో సీసీ కెమెరాలు కీలకపాత్ర పోషిస్తాయని,దొంగతనాలు, ఇతర నేరాలను అలాగే రోడ్డు ప్రమాదాలు మరియు నిందితులను అరెస్టు చేయడంలో కెమెరాలు పోలీసులకు సహాయపడతాయి పేర్కొన్నారు. ప్రధాన రహదారుల వెంబడి కెమెరాలు ఏర్పాటు చేస్తే రోడ్డు ప్రమాదాలను సమీక్షించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు.

★ భద్రతా కెమెరాల వల్ల ప్రయోజనాలు...

భద్రతా కెమెరాలు ఉన్న ఇళ్లలో దొంగతనాలు 300% తక్కువగా ఉంటాయని ఓ అధ్యయనం తెలిపింది. సీసీటీవీ కెమెరాలు ఉన్న కార్ పార్కింగ్ స్థలాల్లో నేరాలు 51% తగ్గాయని, పట్టణ కేంద్రాల్లో 10% తగ్గాయని ఒక అధ్యయనంలో తేలింది. సీసీటీవీ లేని ప్రదేశాలతో పోలిస్తే సీసీటీవీ ఉన్న ప్రదేశాలలో నేరాలు 13% తగ్గాయని పేర్కొన్నారు.



ఎస్ఐ విఠల్ రెడ్డికి నూతనంగా 84 సీసీ కెమెరాలను అమర్చడం అభినందనీయమని ఐ సి ఎల్ ఆదాని కంపెనీల దాతలను, కరణ్ కోట్ ఎస్సై విట్టల్ రెడ్డి సిబ్బందికి పోలీసు అధికారులను అభినందించారు. ఎస్ఐ విఠల్ రెడ్డి పాటలు పాడడమే కాదు నేరస్తులపై గుండెల్లో నిదుర పోతాడని వారి తాటతీస్తాడని తాండూర్ డిఎస్పి బాలకృష్ణారెడ్డి అన్నారు. అనంతరం ఆదాని కంపెనీ వైస్ ప్రెసిడెంట్, ఎస్బిఐ మేనేజర్ లకు జిల్లా ఎస్పీ శాలువలతో కప్పి అభినందించారు. సీసీ కెమెరా ఏర్పాటుకు సహాయక సహకారాలు అందించినందుకు, వారికి శాలువా శీర్లతో సత్కారం చేశారు. అనంతరం కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డి ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ నగేష్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పోలీస్ స్టేషన్ భూమి విరాళాధాత పటేల్ రామ్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ పోరం గుమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పటేల్ సాయి రెడ్డి అలియాస్ నరేందర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి రామచంద్రారెడ్డి, రాసనం మల్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి, గుటిక రాజశేఖర్ రెడ్డి, శకుంతల దేశ్పాండే, హరీశ్వర్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, ఇస్మాయిల్, రాజ్ కుమార్, శరన్ బసప్ప, సుధాకర్, మల్లప్ప, రొంపల్లి సంతోష్ కుమార్, నరసింహులు, విజయ్ కుమార్, ప్రభాకర్ రెడ్డి, భీమప్ప, యువకులు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



★సీసీ కెమెరాల ఏర్పాటుకు తనవంతుసహాయం.. అభినందించిన ఎస్పీ ...

సీసీ కెమెరాల ఏర్పాటుకు కరణ్ కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డికి యాభై వేల విరాళం అందించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గౌతాపూర్ మాజీ ఎంపీటీసీ పి నరేందర్ రెడ్డి అలియాస్ సాయి రెడ్డి ఎస్పీ అభినందించారు.

# ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి

**కొడంగల్, మార్చి 17 (మేజర్ న్యూస్):** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో కార్పోరేట్కు ధీటుగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని కాంగ్రెస్ నియోజకవర్గ ఇంచార్జ్ ఎ.తిరుపతిరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న పాఠశాల భవన నిర్మాణ పనులను కడా ప్రత్యేకాధికారి కె.వెంకట్రెడ్డి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గంలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధితో గ్రామీణ ప్రాంత విద్యార్థులకు మెరుగైన విద్య కోసం సీఎం రేవంత్రెడ్డి కోట్లాది రూపాయలు మంజూర్ చేయడం జరుగుతుందన్నారు. కార్పోరేట్కు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మౌలిక సదుపాయాల కల్పనతో మెరుగైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కొడంగల్ ప్రాంతాన్ని ఎడ్యూకేషన్ హబ్గా తీర్చిదిద్దేందుకు ఇప్పటికే మెడికల్, వెటర్నరీ, నర్సింగ్, ఇంజనీరింగ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూర్ చేయడం జరిగిందన్నారు. నిర్మాణ పనుల్లో నాణ్యత పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆసిఫ్ఖాన్, ఎంఈవో రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 11 మంది విద్యార్థులు గైర్హాజర్... : చీఫ్ సూపరిండెంట్ అన్వార్

పెద్దేముల్, మేజర్న్యూస్ (మార్చి 17): తొమ్మిదవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ప్రశాతంగా జరిగాయి. 11 మంది విద్యార్థులు గైరాజర్ అయినట్లు పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్ పరీక్షల చీఫ్ సూపర్డెంట్ అన్వార్ సోమవారం తెలియచేశారు. మొదటి సంవత్సరం ఎకనామిక్స్,ఫిజిక్స్తో పాటు ఓకేషనల్ పరీక్షలు జరిగినట్లు తెలియచేశారు. పరీక్ష సమయం పూర్తి అయిన తరువాత ఎవరిని అనుమతి ఇవ్వలేదన్నారు. మొత్తం 267 మంది విద్యార్థులు హజరు కావలసి ఉండగా, 11 మంది గైరాజర్ కాగ, 256 మంది విద్యార్థులు పరీక్షలకు హజరైనట్లు చెప్పారు. పరీక్ష సెంటర్ వద్ద ఏలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పరిసరాల్లో 144 సెక్షన్ అమలు చేయడం జరిగిందని, చుట్టు పక్కల ఉన్న జీరాన్స్ సెంటర్లను మూయిచడం జరిగిందని పెద్దేముల్ ఎస్ఐ శ్రీధర్రెడ్డి తెలియచేశారు. పరీక్ష నిర్ణిత సమయానికి విద్యార్థులు ఒక్క నిమిషం ఆలస్యం అయిన కేంద్రంలోని



అనుమతించ వద్దని ఇంటర్ బోర్డు నిబంధనలు విధించడంతో విద్యార్థులు సరైన సమయానికి పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలను పెద్దేముల్ తహసీల్దార్ వెంకటేష్ప్రసాద్ తనికీలు చేయడం జరుగుతుందన్నారు.

గ్రామాలలో త్రాగునీటి సమస్యలు

# తలెత్తకుండా చర్యలు చేపట్టాలి

● మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



ప్రజా దర్బార్లో మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ చైర్మన్ ఆంజనేయులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 17): గ్రామాలలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజాదర్బార్ లో ఆయన పాల్గొని మాట్లాడారు.. వేసవి సమీపించడంతో గ్రామాల్లో త్రాగునీటి సమస్య తలత కుండా ప్రతి ఒక్కరూ ముందస్తుగా చర్యలు చేపట్టాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, ఎంపీటీవో రామకృష్ణ నాయక్, మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్, హౌసింగ్ డిఈ, కాంగ్రె స్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, మాజీ ఎంపీపీ ఆంజిలయ్య గౌడ్, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

● మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి



పూడూర్ మేజర్ న్యూస్ (మార్చి 17): కాంగ్రెస్ ప్రభుత్వంతోనే గ్రామాలకు మహర్దశ కలుగుతుందని మాజీ సొసైటీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి అన్నారు సోమవారం మండల కేంద్రంలో 10 లక్షల ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి చొరవతో గ్రామంలో మౌలిక వసతులు, సిసి రోడ్లు,డ్రైనేజీ ఏర్పాటు చేసి ప్రజలకు సౌకర్యం కల్పిస్తామన్నారు. గ్రామాన్ని అంచలంచెలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు అభివృద్ధిలో అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, నర్సింలు, శ్రీనివాస్, యువజన సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.
విద్యార్థులు ఉన్నత స్థానాలను అధిరోహించాలి

# నవీన ఆదర్శలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం



కొడంగల్, మార్చి 17 (మేజర్ న్యూస్): విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని స్థానిక నవీన ఆదర్శ ఉన్నత పాఠశాల వ్యవస్థాపకులు డి.వెంకటయ్య, రిటైర్డ్ హెచ్ఎం రాములు తదితరులు అన్నారు. సోమవారం పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. విద్యార్థులు నృత్యాలు, ఆటపాటలతో అలరించారు. పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించడం, పరీక్షా విధానం, మెళకువలపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లు, పెన్నులు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు హకీమ్, కరాటే మాస్టర్ జీ.సురేశ్కుమార్, ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్రాజ్, వైస్ ప్రిన్సిపాల్ సంతోష, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉండాలి

- సైబర్ నేరాలు ఎంతో ప్రమాదకరం
- అప్రమత్తం తోనే ఉక్కుపాదం మోపొచ్చు
- డిజిటల్ బెదిరింపులపై 1930 కు ఫిర్యాదు చేయాలి
- వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి వెల్లడి

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 16):సైబర్ నేరాల పట్ల ప్రతిఒక్కరు ఎంతో అప్రమత్తంగా ఉండాలని వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి పేర్కొన్నారు. అప్రమత్తంతోనే వారిపట్ల ఉక్కుపాదం మోపవచ్చు అని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని వినాయక కన్వెన్షన్ హాల్ లో సోమవారం నాడు సైబర్ నేరాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎస్పీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ దోపిడీలు, దొంగతనాల కన్నా సైబర్ నేరాలే అత్యంత ప్రమాదకరమని ఆయన అన్నారు. ఎన్ని కట్టడిలు చేసినా అక్కడక్కడా సైబర్ నేరాలు జరుగుతున్నాయని,ప్రతిఒక్కరు అప్రమత్తంగా ఉంటే వీటికి కళ్లెం వేయవచ్చునని ఆయన అన్నారు. రోజురోజుకు మారుతున్న కాలానికి అనుగుణంగా సైబర్ నేరగాళ్ల మోసాలు పెరిగిపోతున్నా యని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారత దేశ వ్యాప్తంగా ముప్పై వేల కోట్ల సైబర్ నేరాలు జరిగాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రజల అమాయకత్వం, భయం, నిర్లక్ష్యం, అలసత్వం,తదితర వాటిని ఆసరాగా చేసుకొని సైబర్ మోసాలు చేస్తున్నారని,


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్పీ.

నమ్మిన వారిని నట్టేట ముంచుతున్నారని ఆయన అన్నారు. డిజిటల్ అరెస్టులు అంటూ ఎవరు ఫోన్ చేయరని అలాంటి కాల్స్ వస్తే ధైర్యంగా టోల్ ఫ్రీ నంబర్ 1930 కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకుంటే సైబర్ నేరాల పట్ల ఉక్కుపాదం మోపవచ్చునని ఆయన అన్నారు. అంతకుముందు సైబర్ క్రైమ్ డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి 26 రకాల సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. అంతకుముందు తాండూరు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన సైబర్ నేరాలపై అప్రమత్తత పోస్టర్ ను ఎస్పీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, సీఐలు సంతోష్ కుమార్, నగేష్, ఎస్.ఐ రమేశ్ తోపాటు మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు జయప్రసాద్,కార్యదర్శి అనిల్ కుమార్,డాక్టర్ శివకుమార్, పోలీసు సిబ్బంది, విద్యార్థులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజా ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

- జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లింగ్యా నాయక్
- ప్రజావాణికి 144 ఫిర్యాదులు


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అదనపు కలెక్టర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి 17):
ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కల్లెక్టరేట్ సమావేశ హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 144 ఫిర్యాదులు సమర్పించారని,వాటిలో ధరణికి సంబంధించిన భూ సమస్యలు,ఆసరా పెన్షన్లు, ఇరిగేషన్, భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండలాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదులను పరిశీలించారు.

ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఫిర్యాదుదారులకు హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సుధీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర,జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టాలి...

- మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్
- ముజాహిద్ పూర్ పంచాయతీ ఆకస్మిక తనిఖీ



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (మార్చి 17):కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ పంచాయతీని మండల పంచాయతీ అధికారి భాస్కర్ గౌడ్ సోమవారం ఆకస్మికంగా సందర్శించి గ్రామపంచాయతీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. అనంతరం నర్సరీని, కంపోస్టు షెడ్, మోరీలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపిఓ భాస్కర్ గౌడ్ మాట్లాడుతూ... నర్సరీలో ఉన్న మొక్కల్లో ఉన్న పిచ్చి కలుపు మొక్కలను తొలగించి, మొక్కలకు సమృద్ధిగా నీరు అందించి మొక్కల పెరుగుదలకు కృషి చేయాలన్నారు. తడి, పొడి చెత్తను


వివిధ పనులను పరిశీలిస్తున్న ఎంపీవో భాస్కర్ గౌడ్.

వేరువేరుగా కంపోస్ట్ షెడ్డులో వేయించాలన్నారు. మోరీలలో ఎక్కడ నిల్వ లేకుండా గ్రామపంచాయతీ సిబ్బందిచే ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు సక్రమంగా జరిగేలా చూడాలని సూచించారు. వేసవి కాలంలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా తగిన విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎక్కడైనా వాటర్ లీకేజీలు ఉంటే వెంటనే మరమ్మతులు చేయించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ పాల్గొన్నారు.

# తాండూరు మున్సిపల్ ఆఫీస్ ముందు నిరసన చేసిన సిపిఎం పార్టీ

- తాగు నీరు, డ్రైనేజీ సమస్య తీర్చాలంటూ నిరసన

తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 17): తాండూరు మున్సిపాల్టీ పరిధిలోని వివిధ కాలనీలలో నెలకొని ఉన్న మంచి నీరు, తదితర సమస్య లను తీర్చాలి అంటూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు నిరసనకు దిగారు సిపిఎం పార్టీ నేత శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ శ్రేణులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని వివిధ కాలానిలా వాసులు తాగు నీరు కోసం కట కట లు పడుతున్నారు అని అన్నారు. అలాగే డ్రైనేజ్ సిస్టమ్ కూడా సరిగా లేకపోవడంతో పరిస్థితి ఘోరంగా ఉందని అన్నారు. ముఖ్యంగా ఇందిరా నగర్ లోని రెండవ వార్డులో ని ప్రజలు మంచి నీటి కోసం తల్లాడి ల్లీ పోతున్నారు అని పేర్కొన్నారు. ఎన్నో గొప్పలు చెప్పి బుటకపు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ప్రజలను మోసం చేస్తుంది అని అన్నారు. ప్రజా సమస్యలు పరిస్కారం చేయకుంటే ఆందోళన కు


నిరసనకు దిగిన దృశ్యం

దిగుతాం అని అన్నారు నీటి సమస్యను వెంటనే తీర్చాలి అని మున్సిపల్ కమిషనర్ విక్రమ్ సింహ రెడ్డి వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నారాయణ, లక్ష్మి, రేణుక, ఇంత్యాజ్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ రాజశేఖర్ రెడ్డి నామినేషన్‌ను తిరస్కరించాలి

- బీజేపీ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నేతలు


బీజేపీ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(మార్చి 17): బీజేపీ జల్లా అధ్యక్షుడి ఎన్నికకు సంబంధించి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వేసిన నామినేషన్ ను తిరస్కరించాలని వికారాబాద్ జిల్లా బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం బీజేపీ ఎన్నికల అధికారి శ్రీనివాస్‌కు వారు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అనే వ్యక్తి స్థానికుడు కాదని ఆయన గద్వాల్ జిల్లా వాస్తవ్యుడని పేర్కొన్నారు. కావున ఆయన నామినేషన్ తిరస్కరించాలని కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు కె.మాధవ రెడ్డి,రాష్ట్ర నాయకులు కె.శివరాజ్, దిశా మెంబర్ వడ్ల నందు, నాయకులు రమేష్ కుమార్,కరణం ప్రహ్లాదరావు, కె.పి.రాజు, పాండు గౌడ్,తదితరులున్నారు.

## పీర్జాదిగూడలో మండల విద్యాధికారి కార్యాలయం ఏర్పాటు



మేడి పల్లి,మేజర్ న్యూస్ (మార్చ్ 17): మేడ్చెల్ జిల్లా మేడిపల్లి మండల పరిధిలోని పీర్జాదిగూడ జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో మేడిపల్లి మండల విద్యాధికారి కార్యాలయాన్ని తాత్కాలికంగా సోమవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యాలయాన్ని డిసిఈబి కార్యదర్శి సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి, మేడిపల్లి బోడుప్పల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్, దామోదర్, మండల పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాల నిర్వాహలు, కార్యాలయం సిబ్బంది, ఏం ఐఎస్, సిఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.


తాత్కాలిక ఏంఈఓ కార్యాలయాన్ని ప్రారంభించిన డిసి ఈబి కార్యదర్శి సురేష్, ఏం ఈ ఓ, ప్రధానోపాధ్యాయులు.

## సెంట్ మేరీస్ స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు ఘన వీడ్కోలు



శామిర్ పేట, మేజర్ న్యూస్ (మార్చి 17): తూంకుంట మున్సిపల్ పరిధిలోని దేవరయాంజాల్‌లో సెంట్ మేరీస్ స్కూల్‌లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ నీరజా మైకెల్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్టీఏ సభ్యుడు, తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమిడి జైపాల్ రెడ్డి, రామాలయం మాజీ ధర్మకర్త పట్నం నర్సింహ్మారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాయాలని, ఉత్తమ ఫలితాలు సాధించి పాఠశాల, తల్లిదండ్రులు, గ్రామానికి గౌరవం తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం పదో తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు, ఫోటో జ్ఞాపకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# అంగన్వాడీల న్యాయ పోరాటం

● వాగ్దానాలు నెరవేర్చ
కుంటే ఉద్యమం ఉధృతం





మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17)ః అంగన్వాడీ టీచర్లు, హెల్పర్లు తమ హక్కుల సాధన కోసం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద 48 గంటల నిరసన ధర్నా నిర్వహించారు. సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. సునిత, బి. శోభారాణి నేతృత్వంలో జరిగిన ఈ ఆందోళనలో వందలాది మంది అంగన్వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు. సిఐటియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు ఏ. అశోక్ మాట్లాడుతూ, ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు అంగన్వాడీ టీచర్లకు 18,000 రూపాయల జీతాన్ని వెంటనే అమలు చేయాలి. అసెంబ్లీలో జీవో విడుదల చేయకుంటే, మా పోరాటం మరింత తీవ్రతరం అవుతుంది అని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు:**

ఐసిడిఎస్ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం పిఎం శ్రీ పథకం, మొబైల్ అంగన్వాడీ సెంటర్లు, నూతన జాతీయ విద్యా విధానం వంటి కార్యక్రమాలను అమలు చేస్తోందని అశోక్ ఆరోపించారు. ఇవి కొనసాగితే అంగన్వాడీ వ్యవస్థ పూర్తిగా క్షీణిస్తుంది. ప్రభుత్వాలు వెంటనే ఈ నిర్ణయాలను ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి జై చంద్రశేఖర్ మాట్లాడుతూ, గత, ప్రస్తుత ప్రభుత్వాల హామీలు, కోర్టు తీర్పులను గౌరవించి, అంగన్వాడీ ఉద్యోగుల గ్రాట్యుటీ, పర్మినెంట్ నియామకాలు చేపట్టాలి అని కోరారు.

**ఉద్యోగుల ఆగ్రహం – ప్రభుత్వానికి హెచ్చరిక**

ప్రభుత్వం మా సమస్యలను పరిష్కరించకుంటే, రాష్ట్రవ్యాప్తంగా భారీ ఉద్యమాలకు సిద్ధం అవుతాం అని అంగన్వాడీ ఉద్యోగులు హెచ్చరించారు. ఈ ధర్నాలో జి. శ్రీనివాసులు, ఎన్. శ్రీనివాస్, బి. లింగస్వామి, జి. వెంకన్న, పి. గణేష్, సి. చంద్రశేఖర్, ఉన్నికృష్ణ, అంగన్వాడీ యూనియన్ నాయకురాలు శివరాణి, శైలజ, రమాదేవి, భాగ్యరేఖ తదితరులు పాల్గొన్నారు.

# జుంటుపల్లి శ్రీరాములోరి సేవలో ఆర్బిఓఎల్ సీఈఓ శ్రీనివాస్ రెడ్డి

● జుంటుపల్లి రామస్వామి ఆలయం వద్ద కళ్యాణ మండపం
● సరస్వతి పర్తానీ జ్ఞాపకార్థం ● కళ్యాణ మండపం
నిర్మాణానికి రూ.25 లక్షల విరాళం ప్రకటించిన సరస్వతి
శ్రీనివాస్ పర్తాని విరాళ దాత



జుంటుపల్లి శ్రీరాములోరి సేవలో ఆర్బిఓఎల్ సీఈవో బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి



కళ్యాణ మండపానికి భూమి పూజ చేస్తున్న
బుయ్యాని శ్రీనివాస్ రెడ్డి, పర్తని కుటుంబ సభ్యులు

యాలాల/తాండూరు మేజర్ న్యూస్ (మార్చి 17)ః ప్రముఖ వ్యాపారి శ్రీనివాస్ పర్తానీ సతీమణి సరస్వతి దేవి జ్ఞాపకార్థం యాలాల మండలం జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కళ్యాణ మండపం నిర్మాణానికి సోమవారం భూమి పూజ నిర్వహించారు. పర్తనీ కుటుంబ సభ్యులతో కలిసి ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా భూమి పూజ నిర్వహించారు. పర్తానీ కుటుంబం రూ. 25 లక్షలు విరాళం ఇవ్వడంతో ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. కళ్యాణ మండపం శ్రీరామనవమి నాటికి పూర్తి చేయాలని బుయ్యని శ్రీనివాస్ రెడ్డి సదరు కాంట్రాక్టర్ మల్లేష్ కు సూచించారు. పర్తాని కుటుంబ సభ్యులను అభినందనీయమని శ్రీనివాస్ రెడ్డి కొనియాడారు. ప్రసిద్ధిగాంచిన జుంటుపల్లి శ్రీసీతారామచంద్ర స్వామి ఆలయం వద్ద ఈ మండపం నిర్మాణం పూర్తయితే వివాహ శుభకార్యాలకు ఉపయోగ పడుతుందన్నారు. సామాజిక సేవా కార్యక్రమాలకు ప్రతీ ఒక్కరూ ఇతోదిక సహాయం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్యామ్ సుందర్ రావు, హన్మంత్ రావు ,పర్తానీ కుటుంబ సభ్యులు ఓం ప్రకాష్ పర్తనీ, కృష్ణ కుమార్, జయ్ ప్రకాష్ పర్తనీ, శ్రీకుమార్, వెంకట్ రెడ్డి,విజయ్,మురళీ, ఉప్పరి మల్లేష్, ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెండి బకాయిలు వెంటనే చెల్లించాలి...

● బ్యాంకు అభివృద్ధికి సహకరించాలి
● పీఏసీఎస్ సీఈఓ రాజమౌళి



పెద్దేముల్ మండల జైరాంతండాల్లో రైతులకు మెండి బకాయిలు చెల్లించాలని చెబుతున్న సీఈఓ రాజమౌళి.



పెద్దేముల్ , మేజర్న్యూస్(మార్చి 17): రైతులు తీసుకున్న( మెండి బకాయిలు) దీర్ఘకాలిక రుణాలు వెంటనే చెల్లించాలని పెద్దేముల్ మండల తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం( పీఏసీఎస్) సీఈఓ రాజమౌళి అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల జైరాంతండా, సిద్దన్నమడుగుతండా, ఓంలానాయక్ తండాల్లో సీఈఓ రాజమౌళితో పాటు బ్రాంచ్ మేనేజర్ మనోహర్‌లు పర్యటించి మెండి బకాయిలు చెల్లించాలని రైతులకు నోటీసులు అందచేశారు. మెండి బకాయి రుణాలు సకాలంలో చెల్లించి, కొత్త రుణాలు పోందాలని సూచించారు. 2018 నుండి ఓవర్ డీవ్ ఉన్న మెండి బకాయి రైతులకు నోటీసులు ఇవ్వడంతో పాటు వారి ఇండ్ల వద్దకు వెళ్లి రుణాలు రికవరి చేయడం జరుగుతుందన్నారు. తట్టెపల్లి ప్రాథమిక వ్యవసాయ సంఘంకు సుమారు రూ. 60లక్షల మెండి బకాయిలు రైతుల నుండి రావలసి ఉందని అన్నారు. సోమవారం జైరాంతండా, సిద్దన్నమడు గుతండా, ఓంలానాయక్ తండాల్లో పర్యటించగా రూ.లక్ష 90వేల రుపాయలు రికవరి అయ్యిందని సీఓ రాజమౌళి తెలియచేశారు. రైతులకు ఇచ్చిన ధీర్గకాలిన రుణాలు 60శాతం రికవరి అయితేనే ప్రభుత్వం కొత్త రుణాలు ఇవ్వడానికి అస్కారం ఉందన్నారు. అందుకు రుణాలు తీసుకున్న ప్రతి రైతు సకాలంలో రుణాలు చెల్లించి కొత్త రుణాలు అధికంగా పోందాలన్నారు. ఓంలానాయక్ తండాలో మెండి బకాయిలు 28 మంది రైతుల వద్ద సుమారు రూ.38 లక్షలు, జైరాంతండాల్లో ముగ్గురు రైతుల వద్ద రూ.12లక్షలు , సిద్దన్న మడుగుతండాల్లో ఐదుగురు రైతు వద్ద రూ.4.20లక్షల మెండి బకాయిలు ఉన్నాయన్నారు. సంఘం (బ్యాంకు) అభివృద్ది చెందాలంటే రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంకు అభివృద్ధికి సహకరించాలన్నారు. తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించకపోతే అపరాధ వడ్డీ రెండితలు పెరుగుతుందని అపరాధ వడ్డీ పెరుగక ముందే మెండి బకాయిలు చెలింలచాలన్నారు.

## అలియాబాద్‌లో ఘనంగా చిత్తారమ్మ జాతర



చిత్తారమ్మ జాతరలో పాల్గొన్న మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 17)ః శివసత్తుల పూనకాలు, పోతరాజుల వీరంగాల మధ్య భక్తిశ్రద్ధలతో చిత్తారమ్మ జాతర కన్నుల పండుగగా జరిగింది. శామీర్‌పేట మండలం అలియాబాద్‌లో జరిగిన ఈ జాతరలో సోమవారం చిత్తారమ్మ తల్లి కళ్యాణం, అగ్నిగుండాలు, బోనాలు, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. తూము సంతోష్ జ్ఞాపకార్థంగా తూము శ్యామ్ ఆలయానికి రంగులు వేయించాడు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గూదె ఎల్లయ్య, గుర్క కుమార్ యాదవ్, కంఠం కృష్ణారెడ్డి, మాజీ వార్డు సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ



విద్యార్థులకు ప్యాడ్లు అందజేస్తున్న ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి

శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 17)ః తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం బర్రెంకభాయ్ శ్రావణ్ రెడ్డి తమ తండ్రి దేవేందర్ రెడ్డి జ్ఞాపకార్థంగా పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్లు, జామెట్రీ సెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులు శ్రద్ధతో పరీక్షలు రాసి ఉత్తమ ఫలితాలు సాధించి తమ పాఠశాలకు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఏ మెంబర్ జైపాల్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిరుడి బాలేష్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ కట్ట మీనా కుమారి, మాజీ కౌన్సిలర్ పి. నర్సింగరావు గౌడ్, రామాలయ మాజీ ధర్మకర్త పట్నం నర్సింహారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల నాలుగు నెలల బకాయి జీతాలు వెంటనే చెల్లించాలి

● సిఐటియు, ఐఎఫ్టియు డిమాండ్



వినతి పత్రం అందజేస్తున్న కార్మికులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17)ః మున్సిపల్ కార్మికులకు బకాయి ఉన్న నాలుగు నెలల జీతాలను తక్షణమే విడుదల చేయాలని సిఐటియు ఉపాధ్యక్షుడు ఎన్. శ్రీనివాస్, ఐఎఫ్టియు కార్యదర్శి పి. శివబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ఆవరణలో పదుల సంఖ్యలో ఆడ, మగ తేడా లేకుండా నిరసన వ్యక్తం చేసిన పారిశుద్ధ్య కార్మికులు, అనంతరం ప్రజావాణి సమావేశపు హాల్లో జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పంచాయతీ వ్యవస్థ నుంచి మున్సిపాలిటీలలో విలీనమైన కార్మికులు నాలుగు నెలలుగా జీతాలు రాక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం జీతాలు విడుదల చేయకపోవడంతో కార్మికుల జీవనోపాధి సంక్షోభంలో పడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులు తమ కుటుంబాలను ఎలా పోషించాలి అని ప్రశ్నించిన నాయకులు, ప్రభుత్వం తక్షణమే స్పందించి బకాయి జీతాలను చెల్లించాలని డిమాండ్ చేశారు.



# మన ఇంటికే భద్రాద్రి రామయ్య ముత్యాల తలంబ్రాలు...

● రంగారెడ్డి రీజియన్ లాజిస్టిక్ ఎటిఎం రవీందర్



వివరాలు వెల్లడిస్తున్న రంగారెడ్డి రీజియన్ లాజిస్టిక్ ఎటిఎం రవీందర్.

పరిగి, మేజర్ న్యూస్ (మార్చి 17)ః సీతారాముల కల్యాణ తలంబ్రాలు కేవలం రూ. 151 రూపాయలకు ఇంటి వద్దకే పంపిణీ చేయనున్నట్లు టీజీ ఎస్ ఆర్టీసి రంగారెడ్డి రీజియన్ లాజిస్టిక్ ఎటిఎం రవీందర్ అన్నారు. సోమవారం పరిగి లాజిస్టిక్ సెంటర్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ ఆర్టీసీ ప్రారంభించిన లాజిస్టిక్ సర్వీస్ ద్వారా గత నాలుగు సంవత్సరాలలో 2 దపాలుగా మేడారం జాతర సమ్మక్క సారక్క మొక్కు బంగారం మరియు 3 దపాలుగా భద్రాద్రి సీతారాముల కల్యాణ తలంబ్రాలు భక్తుల ఇంటి వద్దకే అందించడంలో వికారాబాద్ జిల్లాలోని భక్తులు అత్యధికముగా బుకింగ్ చేసుకొని తెలంగాణలోనే వికారాబాద్ జిల్లాను మొదటి స్థానంలో నిలిచిందన్నారు. భక్తులకు మరొక సారి ఈ ఏడాది సైతం సీతారాముల కల్యాణ తలంబ్రాలు కేవలం రూ .151రూపాయలకు ఇంటి వద్దకే పంపిణీ చేసేందుకు టీజీ ఎస్ ఆర్టీసి సిద్ధమైందన్నారు. భద్రాచలంలో ఏప్రిల్ 6న శ్రీ సీతారాముల కళ్యాణం జరగనుండగా, కళ్యాణానికి వెళ్లలేని భక్తులు తలంబ్రాలు ఆర్టీసీ కార్గో ద్వారా పొందవచ్చన్నారు. ఇందుకు గాను భక్తులు కేవలం రూ. 151 రూపాయలు చెల్లించి, సమీపంలోని కార్గో కార్యాలయం లో బుకింగ్ చేసుకోవచ్చనీ సూచించారు. ఈ అవకాశం ఈ నెల 12 నుంచి ప్రారంభం కాగా, ఏప్రిల్ 7 వరకు ఉంటుందన్నారు. మరిన్ని వివరాల కోసం శ్రీ రాముల వారి తలంబ్రాల కోసం సంప్రదించాల్సిన నెంబర్లు

**వికారాబాద్ డిపో:**
వసంత్: 9154298740,
**వికారాబాద్ కార్గో:**
చంద్రశేఖర్: 9177636149
**పరిగి డిపో:**
విశ్వనాథ్ గౌడ్:9154298738
**పరిగి కార్గో:**
సిద్దార్థ్: 9162513332
**తాండూర్ డిపో**
చంద్రయ్య: 9154298739
**తాండూర్ కార్గో:**
చింటు: 8309831549
**రంగారెడ్డి ఆర్ఎంఈ:**
భాను ప్రసాద్: 9154298733
ఫోన్ ద్వారా సమాచారం తెలుసుకోవచ్చన్నారు.

# నేరానికి గరిష్ట శిక్ష - ఏడాదిలోపే జీవితఖైదు

● రాచకొండ పోలీసుల నిష్పక్షపాత
విచారణకు న్యాయపరమైన గౌరవం

కీసర,మేజర్ న్యూస్(మార్చి,17):రాచకొండ పోలీసులు తమ నిబద్ధతను మరొకసారి నిరూపించుకున్నారు. కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన హత్య కేసును వేగంగా విచారించి, పక్కా సాక్ష్యాధారాలతో కోర్టుకు సమర్పించడంతో, నిందితుడికి ఏడాదిలోపే జీవితఖైదు శిక్ష విధించబడింది.

**వివరాల్లోకి వెళితే..**

గతేడాది మార్చి 10న, కీసర పరిధిలోని గోధుమకుంటలోని ఓ కోళ్ల ఫారంలో పని చేసే కార్మికుల మధ్య స్వల్ప వివాదం కాస్తా ప్రాణహానికి దారి తీసింది. ఒడిశాకు చెందిన కార్మికుడు బబ్లూ బడా నాయక్ (మృతుడు) మరియు కబిచంద్ర (నిందితుడు) మధ్య డీసీఎం నుండి కోడి పిల్లల సరఫరా సమయంలో తగాదా చోటుచేసుకుంది. పాత గొడవలను మనసులో పెట్టుకున్న నిందితుడు కబిచంద్ర, అదే రోజు సాయంత్రం మృతుడి ఇంటికి వెళ్లి కుట్రపూరితంగా గొడవ సృష్టించి, కుటుంబ సభ్యుల ఎదుటే కత్తితో పొడిచి హత్య చేశాడు.

**విచారణ వేగం - న్యాయపరంగా నిందితుడికి గరిష్ట శిక్ష:**

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కీసర పోలీసులు క్రైమ్ నంబర్:163/2024 అండర్ సెక్షన్ 302 ఐపీసీ కింద కేసు నమోదు చేసి, సీఐ వెంకటయ్య ఆధ్వర్యంలో విచారణ ప్రారంభించారు. అత్యాధునిక సాంకేతికతతో ఆధారాలను సేకరించి, నిష్పక్షపాతంగా విచారణ జరిపారు. ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యాదగిరి వాదనలు వినిపించగా, మల్కాజ్‌గిరి కోర్టు న్యాయమూర్తి బాలభాస్కర్ నిందితుడికి జీవితఖైదు శిక్ష & రూ. 1000/- జరిమానా విధించారు.



**రాచకొండ పోలీసులకు కమిషనర్ అభినందనలు:**

రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు, ఐపీఎస్ విచారణను వేగవంతంగా, నిష్పక్షపాతంగా పూర్తి చేసి, బాధితులకు న్యాయం అందించిన పోలీస్ అధికారులను అభినందించారు. "క్షణికోద్రేకంతో చేసే నేరాలు జీవితాలను నాశనం చేస్తాయి. నేరస్తులను విడిచిపెట్టమని, చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని ప్రజలకు సూచిస్తున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**న్యాయపరమైన న్యాయం - పోలీసుల నిబద్ధతకు నిదర్శనం**

ఈ తీర్పు నేరస్థులకు గట్టి హెచ్చరిక కాగా, రాచకొండ పోలీసులు న్యాయం సాధించడంలో చూపిన చొరవకు మరొక అద్భుతమైన ఉదాహరణ. ప్రజల భద్రత కోసం పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని, న్యాయపరమైన తీర్పుల కోసం సాంకేతిక ఆధారాలతో, ధృడమైన విచారణతో ముందుకు సాగుతున్నామని కమిషనర్ స్పష్టం చేశారు.

# సుమ్మిట్ స్కూల్ నిర్వాకం - బకాయిలు చెల్లిస్తేనే క్యాంపస్‌లో ప్రవేశం

కీసర,మేజర్ న్యూస్(మార్చి,17):

కీసర మండలంలోని బోగారం లోని సుమ్మిట్ స్కూల్ యాజమాన్యం విద్యార్థుల పట్ల కర్కశంగా వ్యవహరించిన తీరు పెద్ద చర్చనీయాంశంగా మారింది. ఫీజు బకాయిలు చెల్లించలేదన్న కారణంతో విద్యార్థులను స్కూల్ క్యాంపస్ లోకి అనుమతించకుండా, బౌన్సర్లతో బయటకు పంపించారని పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**పిల్లలను బౌన్సర్లతో బయటకు పంపడం ఏమిటి?**

తమ పిల్లలు అభం శుభం తెలియని చిన్నారులని, అలాంటి వారిని బౌన్సర్లతో నెట్టడం తీవ్రంగా నిరసిస్తున్నామని పేరెంట్స్ మండిపడుతున్నారు. ఫీజు పూర్తిగా చెల్లించినప్పటికీ, స్కూల్ యాజమాన్యం ప్రోగ్రెస్ రిపోర్ట్ ఇవ్వలేదని ఆరోపిస్తున్నారు. కనీసం విద్యార్థుల అకడమిక్ వివరాలు చూపించకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు.

**అధిక ఫీజులు - విద్యాశాఖ నిర్లక్ష్యం**

స్కూల్ యాజమాన్యం అధిక ఫీజులు వసూల్ చేస్తున్నా, విద్యాశాఖ పట్టించుకో వడం లేదని పేరెంట్స్ ఆరోపిస్తున్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులు ఇలాంటి స్కూల్‌ల మామూళ్ల మత్తులో మునిగిపోతున్నారని మండిపడ్డారు. "మామూళ్లు కాదు, మా రక్తం తాగండి" అంటూ పేరెంట్స్ ఆవేదన వ్యక్తం చేశారు.

**గతంలోనూ ఇలాగే... కానీ చర్యలేదా?**

ఇది తొలిసారి కాదని, గతంలో కూడా స్కూల్ ఫీజు చెల్లించలేదన్న కారణంతో విద్యార్థులను ఎండలో నిలబెట్టిన సంఘటనలున్నాయని పేరెంట్స్ గుర్తు చేస్తున్నారు. అయినప్పటికీ, ఇప్పటికీ విద్యాశాఖ పట్టించుకోకపోవడం దారుణమని పేర్కొన్నారు.

**విద్యాశాఖ మేల్కొనాలంటూ డిమాండ్**

ఇకనైనా జిల్లా విద్యాశాఖ మేల్కొని, సుమ్మిట్ స్కూల్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని పేరెంట్స్ డిమాండ్ చేస్తున్నారు. అధిక ఫీజులు వసూల్ చేయడం, విద్యార్థులను మానసికంగా హింసించడం వంటి ఘటనలను ఇకపై సహించేది లేదని హెచ్చరిస్తున్నారు.

## మేడ్చల్ జిల్లా ఆశా వర్కర్ల డిమాండ్లపై

# నిరసన, ధర్నా ప్రకటన



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 17)ః మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ఆశా యూనియన్ జనరల్ సెక్రటరీ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ప్రకటించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ సీ. ఉమా గౌరీను కలిసి తమ సమస్యలను వివరించారు. ఆశా వర్కర్లకు రూ. 18,000 ఫిక్స్ వేతనం ఇవ్వాలని, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాడ్యుటీ, ప్రమాద బీమా వంటి హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. పని భారం తగ్గించి, ఆశా వర్కర్లను ప్రభుత్వ కార్మికులుగా గుర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. అలాగే ఆశా వర్కర్లపై వేధింపులను అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఉద్యమ కార్యాచరణను ప్రకటించారు. ఈ నెల 18వ తేదీన ఎమ్మార్వో కార్యాలయాల ఎదుట ధర్నా, 19వ తేదీన కలెక్టర్ కార్యాలయాల ముందు నిరసన, 21వ తేదీన పీఎస్సీ సబ్ సెంటర్ల ఎదుట నిరసన, 24వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఆశా వర్కర్లకు రూ. 18,000 ఫిక్స్ వేతనం చేస్తామని హామీ ఇచ్చిందని, సీఎం రేవంత్ రెడ్డి ఆ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే భవిష్యత్తులో ఉద్ధృత పోరాటం ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎం. రేవతి, కళ్యాణి, రాధా, యాదమ్మ, లలిత, కోమలత, మంగ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి:

ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అభిప్రాయ పడ్డారు. హైద రాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవి గా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ,సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,విశ్వవ్యాప్తంగా దాదాపు 7,129 వ్యాధులు ఉండగా,అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు.

ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు ,పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశ్యకతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నండూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్‌స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.